స్థాపితము 1926 రిజిస్టరు నెం. ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్.నరోత్తమరెడ్డి.ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 326 :: హైదరాబాద్ శుక్రవారం 15 - 12 - 1961 :: 4 పేజీలు 7 నయాపైసలు

1961 లో నాటో రాజ్యాల అత్యధిక రక్షణ వ్యయం

ప్యారిస్, డిసెంబర్ 14: 15 రాజ్యాల సభ్యత్వం గల నాటో కూటమి 1961 లో మునుపెన్నడూ లేనంతగా రక్షణ వ్యయము కావించుతున్నదనీ ఈ రక్షణ వ్యయం 87892 మిలియన్ డాలర్లున్నదనీ నేడు అధికార ప్రకటన వెల్వడింది. నాటో రాజ్యాలలో అమెరికా 51098 మిలియన్ డాలర్లు రక్షణకు వెచ్చించి యీఖర్చులిస్టులో ప్రథమ స్థానములో ఉంది. నాటోలోని ఐరోపా రాజ్యాలు మొత్తం 15096 మిలియన్ డాలర్లు వెచ్చిస్తున్నాయి.

కాపీ హోల్డర్లు కూడా ప్రూఫ్‌రీడర్ల తరగతిలోని వారే !

మద్రాసు హైకోర్టు ధృవీకరణ

మద్రాసు, డిసెం 14: వర్కింగ్ జర్నలిస్టుల చట్టములో నిర్వచించిన మేరకు కాపీహోల్డర్లుకూడా ప్రూఫ్‌రీడర్లతరగతిలోకే రాగలరని మద్రాసు లేబర్ కోర్టు కావించిన నిర్ణయాన్ని నేడు మద్రాసు హైకోర్టు ధృవపరిచింది. లేబరుకోర్టు తీర్పుపై హిందూ పత్రిక మేనేజిమెంటువారు పెట్టుకున్న అపీలును నేడు మద్రాసు హైకోర్టు త్రోసిపుచ్చింది.

యుద్ధానికి సిద్ధమై ఉండాలని భారత పటాలాలకు హెచ్చరిక

ఆయుర్వేదవిద్యార్థుల సమ్మె విరమణ

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కింది కాలేజీల విద్యార్థుల సమ్మె ప్రారంభం

హైద్రాబాదు, డిసెం 14

దాదాపు 40 దినాలుగా సాగుతున్న ఆయుర్వేద విద్యార్థులసమ్మె నేడు విరమించబడింది.

ప్రభుత్వాయుర్వేద కళాశాలను, వరంగల్లులోని అనంతలక్ష్మి ఆయుర్వేదకళాశాలను ఉస్మానియాయూనివర్సిటీకి అనుబంధ కళాశాలలుగా కావించడానికి ప్రభుత్వము ఆమోదించిందనీ విద్యార్థులకిచ్చే డిప్లొమాను "గ్రాడ్యుయేట్ కోర్సు ఇన్ ఇండిజినస్ మెడిసిన్" అని మార్చడానికి అంగీకరించిందనీ సమ్మె విరమణ కారణాల్ని వివరిస్తూ సమ్మెకమిటీ కన్వీనర్ తెలిపారు.

సమ్మెవల్ల వాయిదాపడిన సప్లిమెంటరీ పరీక్షలు త్వరలోనే జరుపబడుతాయి. సమ్మెకమిటీ కన్వీనర్ ముఖ్యమంత్రిని, వైద్యమంత్రిని అభినందించారు.

డిసెంబరు15నుండి విద్యార్థులు కళాశాలకు వెళ్తారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీ కళాశాలల విద్యార్థుల సమ్మె

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి అనుబంధింపబడిన కడప, కర్నూలు, నెల్లూరు, అనంతపూర్ జిల్లాల్లోనికళాశాలలకు చెందిన 600 మంది విద్యార్థులు సమ్మె ప్రారంభించారు. కాలేజీస్థాయిలో మాతృభాషలో విద్యాబోధన, జనరల్ ఎడ్యుకేషన్ అనుబంధంపై పరీక్షరద్దు, రోజుకొకపరీక్ష, గ్రూపు సబ్జెక్టుల ఒకటి తర్వాత ఒకటి పరీక్షఇచ్చే ఏర్పాటులను విద్యార్థులు కోరగా యూనివర్సిటి అధికారులు ఆమోదించనందున ఈ సమ్మె ప్రారంభింప బడినట్లు తెలుస్తున్నది.

వాబ్ఝాలం ఇవ్వడానికి 48 గంటల వ్యవధి

శ్రీ చెన్నయ్యను జుడీషియల్ కస్టడీలో ఉంచుతూ మేజస్ట్రేట్ ఉత్తర్వు

హైద్రాబాద్, డిసెం 14

విజయనగర్ కాలనీ హత్య కేసు నిందితుడు శ్రీ టి చెన్నయ్యను నేడు పోలీసు రిమాండు పరిమితి ముగిసినందున 7వ నగర మేజస్ట్రేట్ జమాలుద్దిన్ ముందు హాజరుపరచగా ఆతనిని జుడీషియల్ కస్టడీలో ఉంచడానికి మేజస్ట్రేట్ ఉత్తర్వుచేసి నిందితునివద్ద వాబ్ఝాలం రికార్డు చేయడానికి డిసెంబరు 18 వ తేదీని నిర్ణయించారు.

హత్య జరిగిన రోజున శ్రీమతి సూర్యనారాయణమ్మ ఇంట ఏమి జరిగింది వివరాలివ్వడానికి కూడా నిందితుడు మేజస్ట్రేట్ ముందు నేడు అంగీకారం తెలిపాడు. వాబ్ఝాలం ఇవ్వడానికి 48 గంటలు వ్యవధి ఇవ్వబడిందనీ కాగా వాబ్ఝాలంలో ఏమేమి చెప్పాలో జాగ్రత్తగా ఆలోచించుకోవలసిందనీ కూడా మేజస్ట్రేట్ శ్రీ చెన్నయ్యకు చెప్పారు.

నేడు కోర్టువారికి కేసుకు చెందిన వస్తుజాలం అంతా అందజేయబడింది. శ్రీ చెన్నయ్యకు బేడీలు వెయ్యకుండానే కోర్టులోకి పోలీసులు తీసుకువచ్చారు. ఆతనికి గాయంతగిలినట్లుతెలుపబడినకుడిచేతి చూపుడువ్రేలుఇంకా కట్టుతట్టబడి ఉంది.

మద్యపు దొంగ అరెస్టు

సికింద్రాబాదు పార్కులేన్ లోని కఫ్రీ రెస్టారెంటులో ఖాకీ యెత్తుగా బీర్ సీసాలు, వైన్ సీసాలు దొంగిలించిన జీవన్ (వరంగల్లు) అను నాతనిని పోలీసులు నేడు అరెస్టుచేశారు. ఆతని వద్ద 180 సీసాల బీర్, ఇతర మద్యం దొరికింది. ఈచోరీలో ఆతనికి తోడుగా ఉన్న మరోవ్యక్తి పరారీలో ఉన్నాడట.

(ఎ. ఎస్. ఎస్)

బెర్లిన్ సమస్యా పరిష్కారం

ప్రస్తుత అవకాశాలను వినియోగించుకోవాలని లార్డుహోం సూచన

లండన్, డిసెంబర్ 14

రష్యాతో బెర్లిన్‌సమస్యా పరిష్కారానికి ప్రస్తుతమున్న అవకాశాలను వినియోగించుకొనుటకు పశ్చిమ రాజ్యాలు పూనుకోవాలని బ్రిటన్ విదేశీయాంగశాఖ కార్యదర్శి లార్డు హోం నిన్న నాటో మినిస్టీరియల్ కౌన్సిల్ సమావేశంలోఅన్నారు.

పశ్చిమరాజ్యాలు భాగస్వాముల వలె యీ అవకాశాల వినియోగానికి కృషిచేయాలని ఆయన అభ్యర్థించారని ఒక ప్రతినిధి వెల్లడించారు.

గత కొన్ని మాసాలనుండి రష్యా ధోరణినిబట్టిచూస్తే తూర్పు జర్మనీ శాంతిసంధికి పూర్వము పశ్చిమ దేశాలతో ఒక ఒడంబడికను కుదుర్చుకోజూస్తున్నట్లు విదితమౌతుందని, పరిష్కారానికి యీ సంవత్సరం ఉన్న గడువుసుగూడ కృశ్చేవ్ తొలగించుట వల్లగూడ రష్యాపరిష్కారానికి యిష్టపడగలదని తెలియుచున్నదని లార్డు హోం చెప్పారు.

"శ్రీమతి": ప్రొ॥ కబీర్ నిర్వచనం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

"శ్రీమతి" అంటే లక్ష్మీకళ గలిగిన స్త్రీ అని అర్థం. కాబట్టి ఆ పదాన్ని పెళ్ళిఅయినా కాకపోయినా స్త్రీలకు వాడవచ్చు అని సాంస్కృతిక వ్యవహారాల మంత్రి ప్రొ॥ హుమాయూన్ కబీర్ అన్నారు. నేడు రాజ్యసభలో ప్రొ॥ కబీర్ ఒక చర్చ సందర్భంగా కుమారి శాంత వశిష్ఠ (ఢిల్లీ)ను శ్రీమతి అని సంబోధించినప్పుడు మరో సభ్యుడు ఆమెఇంకా "కుమారి" అని పేర్కొన్నారు. దానిపై ప్రొ॥ కబీర్ "శ్రీమతి"ని నిర్వచించారు.

గోవానుండి 460మంది తరలింపు

ఇంకా పెక్కు మందిని తరలించనున్న వైనం

పాంబిమ్‌గోవా, డిసెం 14

పోర్చుగీసుసైనికులు యెక్కువ ఉద్యోగులయెక్కువ కుటుంబాలను ఖాళీచేయించుపని నిన్నటినుండే ప్రారంభమైంది, దాదాపు 400 మంది స్త్రీలు, పిల్లలు నిన్న లిస్బన్ వెళ్ళుమన్న నౌకలో ప్రయాణమై వెళ్ళారు. అంతేగాకుండా మరొక 60 మంది యీరోజు విమానంలో కరాచీకివెళ్ళారు. పోర్చుగీసువారు వారి కుటుంబాలతరలింపునకు మరొక నౌక సిద్ధంగా యున్నదని, విమానాల ద్వారాగూడ తరలించుట జరుగుతుందని తెలిసింది.

హైద్రాబాదులో సాంకేతిక శిక్షణ పథకం

సాయంకాలం తరగతుల నిర్వహణకు త్వరలోఏర్పాటు

హైద్రాబాద్, డిసెం 14

ప్రస్తుతం ఉద్యోగంచేస్తున్న ఇంజనీర్లకు సాయంతరగతుల పెట్టి వారి యోగ్యతల పెంచేందుకు ప్రయోగ ప్రాతిపదికపై హైద్రాబాదులో త్వరలో ఒక సాంకేతిక శిక్షణస్కీము ప్రారంభించబడుతుంది. ఇది కేంద్ర శాస్త్రీయపరిశోధన సాంస్కృతిక వ్యవహారాల మంత్రాలాంగంచే నిర్వహించబడగలదు.

ఈస్కీముకు రక్షణ మంత్రాలాంగం రాష్ట్రప్రభుత్వం ఇక్కడి వివిధ పారిశ్రామికసంస్థల సహాయం లభిస్తుంది. ప్రతిసంవత్సరం దీనికింద 40 మంది 60 వరకు డిప్లొమా హోల్డర్లుకాగలరు దాదాపు 160 పనివారలు డిప్లొమా హోల్డర్లుగాను నూరునుండి రెండు వందల నిపుణులగు కార్మికులు నిపుణత చెందిన పనివారలుగాను తయారు కాగలరు. ఈస్కీముపై సాలీవారు 1.5 లక్షలఖర్చు అవుతుంది.

ప్రభుత్వోద్యోగుల వేతనాలు

1956 నుండి రు. 15 కోట్ల పెరుగుదల

హైద్రాబాదు, డిసెం 14

1956 లో ఆంధ్ర ప్రదేశ్ ఏర్పడిన తర్వాత ప్రభుత్వోద్యోగుల వేతనపు బిల్లు అదనముగా రు. 16కోట్లకు పెరిగింది. క్రొత్త కార్యాలయం తెరువడం క్రొత్త అధికారుల నియమించవలసి రావడం ఉద్యోగుల సంఖ్య పెంచబడటమువల్ల వేతనాలబిల్లు ఈ విధంగా పెరిగింది. ఉద్యోగుల సంఖ్య 1956 కన్నా 60 శాతం పెరిగింది.

ఇదే విధంగాఉపాధ్యాయులసంఖ్య 2వ్వర రెట్లు పెరిగింది. క్రొత్తగా ఏర్పరచబడిన పంచాయత్‌రాజ్ శాఖలో గూడా చాలామంది ఉద్యోగులు తీసుకోబడినారు.

గోవా విమోచనకు అరబ్ గోరిల్లాలు

అనుమతించాల్సిందిగా ప్రధానికి అభ్యర్థన

హైదరాబాదు, డిసెం 14

10 వేల భారతఅరబ్ గోరిల్లాలను గోవాపై దండయాత్రనల్పి పోర్చుగీసులను పారద్రోలేందుకై అనుమతించాల్సిందిగా ప్రధానిశ్రీ నెహ్రూను అభ్యర్థిస్తూ అఖిలభారత అరబ్‌సంఘాధ్యక్షులు ఉస్మాన్‌ఖాన్ అల్కాయిదా నేడిచట ఒక ప్రకటనచేశారు. గోవా విమోచనానికి భారతపుత్రులు యిక జాప్యాన్ని సహించలేరని ఆయన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ పి. వి. కె. గౌడ్ దీక్ష

హైద్రాబాదు, డిసెం 14

తెలంగాణాలో మద్యనిషేధాన్ని ప్రవేశ పెట్టడానికి ముందు ఇక్కడి 40 లక్షల గీత పారిశ్రామికులకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ వృత్తిని చూపించాలని కోరుతూ శ్రీ పి.వి.కె. గౌడ్ నేడు విలేఖరులకు తన దీక్షలక్ష్యాన్ని తెలిపారు. శ్రీ గౌడ్ నిరాహారదీక్షబూని నేటికిఐయిదురోజులు. ఎక్సయిజు శాఖ మంత్రి గాని లేక ప్రభుత్వంగాని గీత పారిశ్రామికుల ప్రయోజనాలకు భంగం వాటిల్లబోదని హామీ ఇస్తే తాము దీక్షను విరమిస్తామన్నారు.

మద్య నిషేధానికి గీత పారిశ్రామికులు వ్యతిరేకులుకారనికూడా ఆయన స్పష్టపరిచారు. ఆంధ్రలోకూడా దొంగసారా వ్యాపారం పెరగడానికి. మరికొందరు గీతకార్మికులు మద్యనిషేధం అమలులోలేని తెలంగాణకు వచ్చి స్థిరపడి పోవడానికి కూడా అక్కడి గీత కార్మికులకు ప్రత్యామ్నాయ జీవనోపాధిని కల్పించిన ప్రభుత్వ విధానమే మూలమని కూడా ఆయన పేర్కొన్నారు. (మా. వి)

నీటి పారుదల, విద్యుచ్ఛక్తిపై 22 కోట్లు

1962-63లో వెచ్చింప బడునని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి వెల్లడి

హైద్రాబాద్, డిసెం 14

ఆంధ్రప్రదేశ్ తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరానికి (1962-63) కేటాయించిన రు. 50 కోట్లలో నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు నాగార్జునసాగర్ పై వెచ్చింపబడు రు. 9 కోట్లను కలుపుకొని మొత్తం రు. 22 కోట్లు ఖర్చు చేయబడును.

నీటి పారుదల, విద్యుచ్ఛక్తి పథకాలకు వెచ్చింపబడు మొత్తము పోగా మిగతా రు. 28 కోట్లలో వ్యవసాయానికి రు. 7.5కోట్లు,విద్య, సాంఘిక సేవలకు రు. 8 కోట్లు, సమాజాభివృద్ధికి రు. 6.5 కోట్లు, పరిశ్రమలు, గనులపై రు. 4 కోట్లు, రవాణా రోడ్లపై రు. 2 కోట్లు ఖర్చు చేయబడునని ఒక ప్రభుత్వ ప్రతినిధి నేడు విలేఖరులతో అన్నారు.

తృతీయ ప్రణాళిక రెండవ సంవత్సరంలో మొత్తం 50 కోట్లను ఖర్చు చేయుటకు రాష్ట్రప్రభుత్వంతలపెట్టిన విషయం పాఠకులకు విదితమే.

నిరుటికన్న ముడి ఇనుముఉత్పత్తిఆధిక్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

1961అక్టోబరుమాసంలో 1,076,000 మెట్రిక్ టన్నులఇనుము ఖనిజంఉత్పత్తి అయిందని భారత గనుల సమాచార సంస్థనుంచి తెలుస్తున్నది. 1961జనవరి-అక్టోబరు మధ్యకాలంలో మొత్తం 9,767,000 మెట్రికు టన్నుల ఇనుము ఖనిజం ఉత్పత్తిఅయింది. క్రిందటి సంవత్సరం జనవరి-అక్టోబరు మధ్య కాలములో అయిన ఉత్పత్తికంటె ఈ సంవత్సరపు ఉత్పత్తి 9 శాతం హెచ్చు.

అన్ని రాష్ట్రాలకంటే అత్యధికముగా ఉత్పత్తి అయ్యే ఒరిస్సాలో 487,000 మెట్రిక్ టన్నులున్నూ, దానితర్వాత మధ్యప్రదేశ్ రాష్ట్రంలో 26,000 మెట్రిక్ టన్నులున్నూ ఇనుము ఖనిజం ఉత్పత్తిఅయింది. అదే విధంగా బీహారులో 224,000 మెట్రిక్ టన్నులు, మైసూరులో 148,000 మెట్రిక్ టన్నులున్నూ, మహారాష్ట్రంలో 22,000 మెట్రిక్ టన్నులున్నూ, ఆంధ్ర ప్రదేశ్‌లో 16,000 మెట్రిక్ టన్నులున్నూ ఉత్పత్తి అయింది. ఈనెలలో ఇనుము ఉక్కు యంత్రాగారాలలో వాడకం నిమిత్తం మొత్తం 722,000 మెట్రిక్ టన్నుల ఇనుము ఖనిజం విడుదల చేశారు. ఎగుమతుల నిమిత్తం 162,000 మెట్రిక్ టన్నుల ఖనిజం విడుదల చేశారు.

మిగులు ఆహార పదార్థాల పంపిణీ

కెనడా తీర్మానానికి సమితి ఆర్థికసంఘ ఆమోదం

న్యూయార్కు, డిసెం 14

కొన్నిదేశాల ఆహార పదార్థాల మిగులును ప్రపంచ దేశాలకు పంపకం చేసేందుకై ప్రపంచమంతటా ఒకకార్యక్రమాన్ని అమలుపరచాలని కెనడా ప్రతినిధి వర్గం ప్రతిపాదించిన తీర్మానము 72 ఓట్లతో సమితి ఆర్థిక సంఘ ఆమోదం పొందింది.

మొదట యీ కార్యక్రమాన్ని 3 సంవత్సరాల పాటు ప్రయోగాత్మకంగా అమలు పరుస్తారు. నూతన ఆహార పథకాన్ని అమలు పరచుటకు సమితిఆహార,వ్యవసాయసంస్థ రోంలో 1962 ప్రారంభంలో సమావేశమౌతుంది. తీర్మానము అమలులోకి వచ్చేముందు సమితి సర్వ ప్రతినిధి సమావేశము ఆమోదం పొందాల్సి వుంది.. నిన్న ఆర్థికసంఘంలో అనుకూలముగా లభించిన ఓట్లనుబట్టి సర్వ ప్రతినిధి సమావేశంలో మెజార్టీఓట్లు లభిస్తాయనుటలో సందేహంలేదు.

గోవన్ సివిల్ ఆఫీసర్లు

పోర్చుగల్‌కు వెళ్ళనిరాకరణ

బొంబాయి, డిసెం 14

గోవన్ సివిల్ ఆఫీసర్లను పోర్చుగల్‌కు బదిలీ చేయుటకు పోర్చుగీసు అధికారులు ఉద్దేశించగా వారు గోవాలోనే వుంటామని చెప్పారని బొంబాయి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ గోవా చర్యాసమితికి వర్తమాన మందింది.

ఈమధ్య పోర్చుగీసు అధికారులు సివిల్ ఆఫీసర్లను విచారించగా వారు పోర్చుగల్‌కు వెళ్ళనిరాకరించారట.

కటాంగాలో యుద్ధవిరమణ

యుథాంట్‌కు బ్రిటన్ విజ్ఞప్తి లేఖ

న్యూయార్క్, డిసెం 14

కటాంగాలో ప్రస్తుతం జరుగుచున్న యుద్ధంవల్ల అస్తినష్టమేగాక. ప్రాణనష్టంకూడ అధికంగా జరుగుచున్నదని కనుక తక్షణమే యుద్ధమును విరమించాలని సమితి శాశ్వతప్రధాన కార్యదర్శి యు థాంట్‌ను నిన్న బ్రిటన్ అభ్యర్థించింది

బ్రిటన్ అభ్యర్థనలేఖను సమితిలో బ్రిటన్ ప్రతినిధి సర్ పాట్రిక్ దీన్ యుథాంట్‌కు అందజేశారు. యుథాంట్ అభిప్రాయాలేవో తెలియలేదుకాని ఆఫ్రేషియాదేశాలు ప్రస్తుత పరిస్థితులలో యుద్ధమును విరమించగూడదని నిర్ణయించాయి ఎంతవరకు సమితి మెజారిటీఓట్ల మద్దతుతన కుంటుందో అంతవరకు యు థాంట్ యుద్ధవిరమణకు అంగీకరించరని యిచట పలువురు భావిస్తున్నారు. యుథాంట్‌కు మెజార్టీ బలమున్నదని ఆఫ్రేషియా రాజ్యాలతీర్మానం ఒక నిదర్శనం.

అణా నాణెం చలామణి

హైద్రాబాద్, డిసెం 14

కొన్ని ప్రాంతాలలో ఒక అణా నాణేన్ని స్వీకరించడము లేదని ప్రభుత్వం దృష్టికి వచ్చింది. రెండణాల నాణేలు, అర్ధణా నాణేలను మాత్రమే చలామణి నుండి ఉపసంహరించారు తప్ప ఇతర నాణేలు అంటే ఒక అణా నాణెం, నాల్గణాల నాణెం, 8 అణాల నాణేలు, యిప్పుడు కూడా చలామణిలో ఉంటాయని ఈ సందర్భంగా ప్రభుత్వం ప్రకటిస్తున్నది. ఎట్టి ఆటంకములు లేకుండా ఆ నాణేలను స్వీకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేయబడింది.

కాన్సల్ జనరల్ సైమన్స్ అమెరికా ప్రయాణం

మద్రాసు, డిసెం 14

మద్రాసులో అమెరికన్ కాన్సల్ జనరల్ డాక్టర్ ఎం మన్ డబ్ల్యు. సైమన్స్ సెలవుమీద నేడు అమెరికా వెళ్ళుతున్నారు దారిలోన్యూఢిల్లీలో ఆగి అమెరికా రాయబారి కార్యాలయం వారితో సంప్రతింపులు జరుపుతారు. డాక్టర్ సైమన్స్ ఫిబ్రవరి నెల మధ్య భాగంలో మద్రాసుకుతిరిగి వస్తారు.

డాక్టర్ సైమన్స్ లేనిసమయంలో అమెరికన్ కాన్సల్ డాక్టర్ ఆల్బర్టు డి. మస్కాటివారి విధులను నిర్వర్తిస్తుంటారు.

సేనా విమాన దళాధిపతులు, ఉన్నతాధికారుల సమావేశం

అమెరికాచే మరొక అణ్వాస్త్ర ప్రయోగం

వాషింగ్టన్, డిసెం 14

నిన్న అమెరికాభూగర్భంలో మరొక అణ్వాస్త్రమును ప్రయోగించిందని అణుశక్తి కమిషన్ ప్రకటించింది.

.....

హైద్రాబాద్ జిల్లాకు రు. 10 వేల బహుమతి

ఖరీఫ్ రాబిపంటల హెచ్చింపునకు

హైద్రాబాదు, డిసెంబర్ 14

1959-60 సంవత్సరంలో ఖరీఫ్ మరియు రాబిపంటలందు ఎక్కువ ఆహారోత్పత్తిని సాధించినందుకు హైదరాబాదు జిల్లాకు మొదటి బహుమతి లభించింది. మొదటి బహుమతి విలువ రు. 10 వేలు. ఈ డబ్బుతో ఒకట్రాక్టరును కొనడానికి జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ నిర్ణయించింది.

గోవా సరిహద్దుల్లో 'భారతసేనకు స్వాగతం' అంటూ స్థానికులచే స్వాగత ద్వారాల నిర్మాణం

బెల్గాం, డిసెంబర్ 14

గోవాసరిహద్దుల్లో నిలుపబడినభారతపటాలాలన్నింటికీ యుద్ధానికి సిద్ధంగా ఉండాల్సిందిగా హెచ్చరిక ఇవ్వబడింది. పోర్చుగీసువలసపాలనను నిర్మూలించడానికి గోవాపై సైనికచర్య ఇక తప్పనిసరిగా జరిగే అవకాశం స్పష్టమౌతున్నది. సైనిక వైమానిక దళాధిపతులు, ఇతర ఉన్నత సైనికాధికారులూ నేడిక్కడ సమావేశమై గోవాపరిస్థితిని, ఏర్పాట్ల బాగోగులను పరిశీలించి సమీక్షించారు.

నేడిక్కడ జరిగిన సైనికాధికారుల సమావేశానికిహాజరైనవారిలో పదాతిదళాధిపతి జనరల్ థాపర్, వైమానిక దళాధిపతి ఏర్‌మార్షల్ ఇంజనీర్, దక్షిణకమాండ్ సేనాని లెఫ్టినెంట్ జనరల్ చౌధరీలు ఉన్నారు. థాపర్, ఇంజనీర్లు నేడే ఇక్కడికివచ్చి సరిహద్దు ప్రాంతాలలో పరిశీలన పర్యటన జరిపారు.

ఏకణంలోనైనా యుద్ధం ప్రారంభము కావచ్చునన్న యీ వాతావరణంలో గోవాలోని పోర్చుగీసు అధికారులకు అలజడి భయోత్పాత స్థితి అధికమౌతున్నాయి. అక్కడి సేనల్లో కూడా తాము గెలుస్తామన్న ఆశ కనిపించడంలేదు. గోవాలోని పిరిలియన్లం కాకూడా తమవద్దగల ఆయుధాల్ని సైనికుల వశం చేయాలని గోవా రేడియో నేడు ప్రసారం చేసింది.

గోవాలో ఇప్పటి స్థితిగతులు

గోవా సరిహద్దులలోకి వెళ్ళడానికి నిరాకరించిన 10 మంది పోర్చుగీసు శ్వేత సైనికుల్ని నిన్న పంజిం జైలులో నిర్బంధించినట్లుకూడా తెలుస్తున్నది. గోవాలో పోర్చుగీసువారు కూడా సేనల్ని దట్టిస్తున్నారు. సరిహద్దుల్ని దాట ప్రయత్నించిన గోవన్లను నిరోధించడంగాని అరెస్టు చేయడంగాని జరుగుతున్నది. గోవాలో ప్రజలు పోర్చుగల్ నుండి పంపబడుతున్న డబ్బా ఆహార పదార్థాలతో పొట్ట పోసుకోవాల్సి వస్తున్నదట. జీవితావసర వస్తువుల ధరలు విపరీతమైపోయాయట. భారతదేశంలోని బంధువులకు వ్రాసే ఉత్తరాలన్నీ సెన్సార్ చేయబడుతున్నాయి.

యుద్ధమే సంభవిస్తే భూపద్ధ విధానాన్ని అవలంబిస్తూ పోర్చుగీసు అధికారులు భవనాల్ని, పురావస్తు నిధులాల్ని: చర్చిల్ని, హోర్డింగ్‌లను నాశనము చేయకుండా నిరోధించేందుకు గోవా జాతీయ వాదులు సిద్ధపడుతున్నట్లుకూడా యిక్కడికి సమాచారం అందింది. పోర్చుగీసువారు ఏర్పాటు చేస్తున్న మందు పాతర్లను ప్రేల్చకుండా ఎలా నిస్తేజపరచవచ్చునో జాతీయవాదులు ప్రజలకు తెలియజెప్పుతున్నారు.

"భారతసేనకు స్వాగతం"

గోవాకు ఉత్తరాన సావంత్ వాడి, అరోండా, తదితర భారతీయ ప్రాంతాల్లో "భారత సేనకు స్వాగతము", "గోవాను విముక్త పరచండి" అని నినాదాలు వ్రాయబడిన స్వాగత ద్వారాలు ప్రజలు నిర్మించినట్లుకూడా తెలిసింది. గోవామీద తక్షణం సైనిక చర్య జరపాలని యిక్కడి గ్రామస్తులు కోరుతున్నట్లు అక్కడ పర్యటించి వచ్చిన గోవావిమోచన సమితినాయకులు తెలిపారు.

పోర్చుగీసు సేనానుల విజ్ఞప్తి

యుద్ధం సంభవించినప్పటికీ పోర్చుగల్ గౌరవరక్షణకై ప్రజలు కలవరపాటు ప్రదర్శించకుండాప్రశాంతంగా ఉండాలని పోర్చుగీసు సేనానులుస్థానికులకువిజ్ఞప్తిచేస్తున్నారు. గోవాకోసం అత్యున్నతత్యాగాలకయినా సిద్ధపడండని కూడా కోరబడుతున్నది. గోవా గవర్నర్ జనరల్ నిన్నవిమానములో లిస్బన్ వెళ్ళాడట.

గోవాలో రహస్య జాతీయవాదులకు పోర్చుగీసు పోలీసులకు మధ్య అక్కడక్కడ ఘర్షణలు జరుగుతూనే ఉన్నాయి.

శ్రీ గాతులచ్చన్న

విజయవాడ, డిసెం 14

ఆంధ్రప్రదేశ్ స్వతంత్రపార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ జి లచ్చన్నకు ఈమధ్య శ్రీకాకుళంలో జీప్ ప్రమాదమందు స్వల్పగాయాలు తగిలాయి. వీరు త్వరలో విశాఖపట్టణం కె. సి. ఆస్పత్రి నుండి విడుదల చేయబడగలరు.

యుద్ధానికిదిగవద్దని బ్రిటన్ విజ్ఞప్తి

గోవా సమస్యపై ఇండియా, పోర్చుగల్ ప్రభుత్వాల ప్రయత్నాలపట్ల ఆందోళన

లండన్, డిసెం 14

గోవాసమస్య పరిష్కారానికై బలప్రయోగానికి పూనుకోవద్దని భారతప్రభుత్వానికీ, కయ్యానికి కాలుదువ్వుతున్నట్లు భావించే వీలుగలసంఘటనలకు దారితీయవద్దని పోర్చుగల్ ప్రభుత్వానికీ నేడు బ్రిటిష్ ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది.

ఇటీవలి పరిస్థితులద్వారా ఉభయ దేశాలమధ్య శత్రుత్వచర్యలు తప్పనిసరి అనిపించడంవల్ల బ్రిటిష్ ప్రభుత్వము ఆందోళన చెందుతున్నట్లు విదేశాంగశాఖ ప్రతినిధి తెలిపాడు. ఉభయదేశాలకూ అంగీకారముగాఉంటే గోవాకు అంతర్జాతీయ పరిశీలకుల్ని పంపించాలన్న పోర్చుగల్ ప్రతిపాదన బ్రిటన్‌కు ఆమోదయోగ్యంగా తోచినట్లు ఆతడన్నాడు. పోర్చుగీసు రాయబారి యీనెల 19వతేదీన బ్రిటిష్ డిప్యూటీ విదేశాంగ మంత్రి ఎడ్వర్డు బీతోతో గోవావిషయమై చర్చించాడని ఒక స్నేహరాజ్యం, ఒక కామన్వెల్తు సభ్యరాజ్యం ఇలా శత్రుచర్యలకుదిగే స్థితికి రావడంపట్ల బ్రిటిష్ ప్రభుత్వము విచారం వ్యక్తపరిచిందనీ ఆ ప్రతినిధి తెలిపాడు. ఉభయ పక్షాలూ యుద్ధానికి దిగవని ఆశిస్తున్నదేగాని బ్రిటన్ మధ్యవర్తిత్వానికి పూనుకోడములేదని ఆతడు స్పష్టపరిచాడు.

ఢిల్లీలో కూడా బ్రిటిష్ అధికారులు భారతాధికారులమధ్య సమావేశాలు జరుగుతూ బ్రిటిష్ ప్రభుత్వ దృక్పథం తెలియజరచబడుతున్నట్లాతడు చెప్పాడు. ప్రధాని మాక్మిలన్ నుండి ప్రధాని నెహ్రూకు ఒక సందేశము పంపబడిందన్న విషయమయి ఆతడు వ్యాఖ్యానించనిరాకరించాడు. గోవా విషయంలో తోడ్పడకల్పించుకోవాలని బ్రిటన్ భావించడంలేదట.

బ్రిటిష్, అమెరికన్ అభిప్రాయాలు

గోవాపై పోర్చుగల్‌కు ఇండియాకు యుద్ధమే సంభవించి పోర్చుగల్ బ్రిటన్ సహాయాన్నికోరితే ఏమి చేస్తారన్న ఒక ప్రశ్నకు బ్రిటిష్ ప్రతినిధి జవాబిస్తూ ఇండియాతో శత్రుచర్యలకు దిగేప్రసక్తే లేదన్నాడు. బ్రిటన్‌తో చేసుకున్న ఒడంబడికలను రద్దు చేసుకుంటామని అప్పుడు పోర్చుగల్ హెచ్చరిస్తే ఏమంటారన్న ప్రశ్నకాతడు జాన్‌పీ చెప్పజాలనన్నాడు.

అమెరికా రాయబారి గాల్‌బ్రేత్ కూడా నేడు భారత విదేశాంగ శాఖ కార్యదర్శి శ్రీ దేశాయిని కలిసిగోవా విషయం చర్చించారని నేడు తెలుపబడింది పోర్చుగల్, ఇండియాలుయుద్ధానికి దిగరాదనే గాల్‌బ్రేత్ కూడా ఆశించాడట. అయితే గోవా పట్ల పోర్చుగల్ అనుసరిస్తున్న విధానము మాచేమిటన్న ప్రశ్నకు ఒక అమెరికన్ అధికారి ఆ విషయంలో తాముపోర్చుగల్‌ను మందలిస్తున్నామని తెలిపాడు. కాలనీల విషయమై అమెరికా అభిప్రాయం సమితి తీర్మానము ఓటింగ్ ద్వారానే స్పష్టమైందనీ గోవాను కాలనీగానే అమెరికా భావిస్తున్నదనీ కూడా ఆ అధికారి అన్నాడు.

నేడు ఢిల్లీలో విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు విలేఖరులతో మాట్లాడుతూ గోవా పరిస్థితిపై బ్రెజిలియన్ రాయబారినుండి అధికారపూర్వకముగానాని ఇతరశాఖగానాని ఎట్టి ప్రతిపాదనా చేరలేదన్నారు. నిన్న బ్రిటిష్ హైకమీషనర్ గోరేబూత్ విదేశాంగశాఖ కార్యదర్శిని కలవడం తప్ప ఇంకేమీ జరుగలేదనీ నేడుపాకిస్తాన్ నుండి తిరిగివచ్చిన అమెరికా ప్రతినిధి కూడా విదేశాంగశాఖ కార్యదర్శితో చర్చించాడనీ ఆయన తెలిపారు.

ఐక్యఅరబ్‌రిపబ్లిక్ దౌత్యకార్యాలయంద్వారా పోర్చుగల్ ప్రభుత్వానికి పంపిన రెండుఆక్షేపణపత్రాల్ని భారత ప్రభుత్వం నేడు విడుదల చేసింది. మొదటిపత్రం డిసెంబరు 4 న, రెండో పత్రం డిసెంబరు 11 న పంపబడ్డాయి.

13 వ తేదీన నీటి సప్లయి బంద్

హైద్రాబాద్, డిసెం 14

కొన్ని మరమ్మతుపనుల నిమిత్తము యీ దిగువ ప్రాంతాలకు 16 వ తేదీ శనివారం ఉదయం10 నుండి సాయంత్రం 6 గంటల వరకు నీటి సప్లయి బందవుతుంది:

మోజంజాహీమార్కెట్, రెసాలా అబ్దుల్లా, నిజాంసాహీ రోడ్, శంకర్ బాగ్, తోప్‌ఖానా, సిద్దంబర్‌బజార్, ఉస్మాన్‌గంజ్, ఫీల్‌ఖానా, కోల్సావాడి, భగవాన్‌గంజ్, బేగంబజారు పహాన్ వాడి, ఉస్మానియా ఆసుపత్రి, స్ట్రీట్ బాదేసాహెబ్, తుల్జా గూడా.

బ్రిటన్‌లో గ్రంథాలయాల తీరు

భారతీయుని ప్రశంస

లండన్, డిసెం 14

బ్రిటన్‌లో చాలా గ్రంథాలయాలను చూచాను. గ్రంథాలయాలను ప్రజలు వీలైనంత ఎక్కువగా ఉపయోగించుకునేట్టు చేసే సహాయం చాలా సంతోషం కలిగించినది. ఆ కర్షకంగా అమర్చుతారు. గ్రంథాలను అన్నారు శ్రీ ఎమ్. వి. మాత్యూ కేరళ రాష్ట్రంలోని త్రిచూరు నివాసి శ్రీ మాత్యూ గ్రంథాలయాల నిర్వహణలో బ్రిటన్‌లో రెండు సంవత్సరాలు శిక్షణ పొందినారు.

బ్రిటన్ గ్రంథాలయాల సంఘం ఇచ్చిన సౌకర్యంతో బ్రిటన్‌కు వెళ్ళి, బ్రిటిష్ కౌన్సిల్ సౌకర్యంతో శిక్షణ పొందినారు శ్రీ మాత్యూ. లీడ్స్ నగరగ్రంథాలయములలో పనిచేశారు.

ఆంధ్రప్రదేశ్‌లో కంపెనీల చట్టనిర్వహణ

1961 నవంబరు నెల వివరాలు

హైదరాబాద్, డిసెం 14

ఆంధ్రప్రదేశ్‌లో క్రిందటి నెలలో ఒక ప్రయివేటు కంపెనీ, మూడు పబ్లిక్ కంపెనీలు రిజిస్టరయినాయి. ఆ ప్రయివేటు కంపెనీ యొక్క అధికారం పొందినమూలధనం రు. 2లక్షలు మిగతమూడుకంపెనీలపేర్లు ఇవి: కెమికలు లిమిటెడు, రాజ్ ఫ్రాబికు లిమిటెడ్, విశాఖపట్టణం సుగర్ అండ్ రిఫైనరీ లిమిటెడు. ఒక ప్రయివేటు కంపెనీ లిక్విడేటు అయింది.

ఒక పబ్లిక్ కంపెనీ-ఖాన్ అండ్‌కో లిమిటెడు కంపెనీల రిజిస్టరు నుంచి తొలగించారు. దక్కన్ మార్బుల్ అండ్ మైనింగు కంపెనీ పబ్లిక్ మరొక ప్రైవేటు కంపెనీ రద్దు అయాయి. ఒక పబ్లిక్ కంపెనీ హైదరాబాదు యునైటుడు ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడు హిందూస్థాన్ ఇండియన్ ఇన్స్యూరెన్సు కంపెనీలో విలీనం కావాలని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు 1961 నవంబర్ 10వ తేదీన ఉత్తర్వు చేసింది. చట్టరీత్యాసంపదవలసినరిటర్నులు పంపనందుకు 8 కంపెనీలు, వాటి డైరెక్టర్లు. లిక్విడేటర్లపై 15 ఫిర్యాదులు కోర్టులో దాఖలయాయి. విధించబడినజరిమానా మొత్తం రు,415.

హైదరాబాదులోని రాష్ట్ర కేంద్ర గ్రంథాలయానికి నవంబరు నెలలో 81.552మంది పాఠకులు రాగా వారికి 12.993 పుస్తకాలను జారీ చేశారు. ఈనెలలో గ్రంథాలయ సభ్యులసంఖ్య 1,952ఉండగా మొత్తం 8,487 పుస్తకాలను వారికి ఇవ్వటము జరిగింది. బాలల విభాగానికి 8,340 మంది పాఠకులు వచ్చారు. 2,429 పుస్తకాలను వారికి ఇచ్చారు.

4 వ వారము

కె. ఎస్. ఫిలిమ్స్:

ఋ మ్రా

కా: మధు బాల, కిషోర్‌కుమార్, చంచల్, జయంత్, లలితాపవార్, జగ్జన్.

దర్శకత్వం: శంకర్ ముఖర్జీ

సంగీతం: కిషోర్ కుమార్

ప్రభాత్ - హైదరాబాద్

ఆటలు: 3-15, 6-30, 9-30.

—విజయ విడుదల.

హోమివాడియాన్

సంపూర్ణ

రామాయణం

గేవాకలర్‌లో (హిందీ)

13 వ వారం

కృష్ణా

గుల్జార్ హౌజ్, హైదరాబాద్

ఆటలు: 2-30. 6-00 9-30.

6 వ వారం:

సైదియా- బారంగాబాద్.

రేపటి నుండి:

సిటీ- రాయ్‌చూర్

తదుపరివార్పు: సుందర్ - ఖమ్మం

(తెలుగు చిత్రం)

చిత్రా డిస్ట్రిబ్యూటర్స్ విడుదల.

ప్లవ సం॥ మార్గశిర శు॥ అష్టమి
వ 12-39 పూ భా ఉ 8-31
సా వ 5.39 మొ: 7-11 వరకు
మార్గళి ప్రారంభం
(శాలివాహన శకము: 24-9-1883)
15-12-1961 శుక్రవారము

" సిరిపెంపునఁ గడు నొప్పెదు సురనాయక యిపుడు మీఁదఁ జూచెదు నీకుం బరిభవము దెచ్చుటకునై కరము వెసన్ వచ్చుఁ జేటు కాలము తెఱఁగున్."

—భారతము (శాంతి)

గోలకొండపత్రిక

ఫోన్. నెం. 35280

15 డిసెంబర్ 1961

శుక్ర వారము

కటాంగా వ్యవహారంలో బ్రిటన్ పాత్ర

—(o)—

భద్రతామండలి తీర్మానాన్ని అనుసరించి, కటాంగాలో విదేశీ కిరాయా సైనికుల ఆట కట్టించి సమితి బలాలకు విధి నిర్వహణలోగల ఆడ్డంకుల తొలగించడానికి తోడ్పడేబదులు బ్రిటన్ సైంధవ పాత్రను వహిస్తున్నది. ఈ విధంగా బ్రిటన్ కాంగోలో ఐక్యతా పరిపోషణకు కటాంగా ప్రత్యేక ప్రతిపత్తిని అంతమొందించడానికి సమితి తీసుకునే చర్యలకు అడ్డుపుల్లల వేస్తున్నది.

కటాంగాలో కొన్నిమాసాల క్రితమేసమితిమరియుషోంబేబలాల మధ్య పోరాటం చెలరేగి తీవ్ర నష్టాలువాటిల్లాయి. ప్రెసిడెంట్ షోంబే కాంగో ప్రధాని లుముంబా హత్యకు, సమితి పూర్వ ప్రధానకార్యదర్శి హామర్షెల్డ్ దుర్మరణానికి బాధ్యుడనే సత్యం సత్యప్రపంచమంతా ఎరిగినదే, అట్టి వ్యక్తిని బ్రిటన్ తో పాటు ఫ్రాన్సు, బెల్జియంలాంటి దేశాలు బలపరుస్తూ కాంగో ఐక్యతను ఆదేశంలో శాంతిభద్రతల పునఃప్రతిష్ఠించడాన్ని నిరోధిస్తున్నవి.

బ్రిటన్ ఒకవైపు సమితిని బలపరుస్తున్నా నంటూనే కటాంగాతో పోరాడుచున్న సమితి సైన్యానికి బాంబుల సరఫరాను ఆపివేసింది. ఈ పరిస్థితుల్లో బ్రిటన్ బాంబుల సరఫరా చేయాల్సిన అవసరంలేదని సమితి కార్యదర్శి ఉథాంట్ తన అభ్యర్థనను ఉపసంహరించుకొనక తప్పలేదు. కటాంగాలో పోరాట విరమణను అంతా కోరుతూనే ఉన్నారు. యుద్ధాన్ని, రక్తపాతాన్ని ఎవరూ కావాలని ఆహ్వానించడంలేదు.

కటాంగా అధ్యక్షుడు షోంబే సమితి బలాలపై కత్తికట్టి వారిని పూర్తిగాధ్వంసంచేయాలని సంకల్పించబట్టే స్వీయ రక్షణార్థం సమితి ఘర్షణకు దిగక తప్పిందికాదు. కటాంగాలో అలుముకున్న ఆటవిక పరిస్థితుల అంతమొందించి శాంతి స్థాపనలో తోడ్పడటం సమితి ఆశయాల సాధనకు అవసరమైనంత మేరకే బలప్రయోగాన్ని చేయడం జరుగుతున్నదేకాని అన్యథా కాదు, సమితికి కీర్తి ప్రతిష్ఠలకు గీటురాయిగా తయారయిన కాంగో సమస్య పరిష్కారానికి జరుగుచున్న కృషిలో యునైటెడ్ స్టేట్సు ఈ ప్రపంచ సంస్థకు అండగా నిలువడం హర్షింపదగిన విషయం. ప్రస్తుత పరిస్థితుల్లో కటాంగాలో యుద్ధ విరమణకు షోంబే సైన్యాన్ని పూర్తిగా నిరాయుధం చేయడం, కాంగోలోని విదేశ కిరాయా సైనికుల వెళ్ళగొట్టడంకన్న మరోమార్గం లేదు. ఈ రెండుపర్తులు పూర్తి చేయబడడంతో పాటు షోంబే కాంగో ప్రధాని అదౌలాతో కటాంగా ప్రత్యేక ప్రతిపత్తిని అంతమొందించడానికి సంప్రదింపులు జరిపి ఒక అంగీకారానికి రావలెను. ఇవన్నీ లేకుండా సమితి యుద్ధవిరమణకే దిగితే కాంగోలో సమితి పరిస్థితి పూర్వంకన్నామరింత అధ్వాన్నమైపోక తప్పదు.

వలసతత్వ వాసనలపూర్తిగా వదలలేని బ్రిటన్, ఫ్రాన్సు, బెల్జియంలు కాంగో సమస్య ఒక కొలికికి రాకుండా చేస్తున్నందుకు పూర్తి సభ్యప్రపంచం ఏవగించుకుంటున్నది. షోంబేను ఈ రాజ్యాలు తమ స్వార్థప్రయోజనాల ఆశించి సమర్థిస్తున్నాయే కానికాంగో ప్రజలసంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొనికాదు. ఈ రాజ్యాలు తమ కుత్సితమైనవిధానాలమానానికి ఆఫ్రికాఖండంలో కమ్యూనిస్టు రాజ్యాలపట్ల సానుభూతి ఇనుమడించడం తథ్యం.

కటాంగాలో ఈతడవ సమితి బలాలది పైచేయిగా ఉండటానికి గల కారణం భారత మరియు స్వీడిష్ జెట్ విమానాలతోడ్పాటు ఉండటమే. వీనికి తగినబాంబులు సరఫరా చేయబడనిది ఇవి పదాతిదళాలకు అధిక రక్షణను ఇవ్వలేవు. బ్రిటన్ కటాంగా పోరాటంలో అవలంబిస్తున్న వైఖరి సమితిని బలహీన పరచడమేకాక వెన్నుపోటు పొడిచేదిగా ఉన్నది. ఈపరిస్థితుల్లోసమితిప్రధానకార్యదర్శి ఉథాంట్ ఇతర దేశాల నుండి సమితి బలాలకై అవసర సహాయాన్ని పొందడానికి పోరాటాన్ని కొనసాగించడానికి కృతనిశ్చయమై ఉండడం హర్షింపదగినది.

బ్రిటన్‌తోపాటు, రోడేసియా గూడాసమితికి వ్యతిరేకంగావ్యవహరిస్తూ షోంబేకుమద్దతు ఇస్తుండడం విచారకరమైన విషయం. షోంబేకు తగు విధంగా గుణపాఠం చెప్పడంతోపాటు కాంగో ఊబినుండి ఐక్య రాజ్య సమితి త్వరలో జయటపడేలా తోడ్పడం దాని సభ్యరాజ్యాల కర్తవ్యము. లేనిచో సమితి పరిస్థితి మరింత అధ్వాన్నం కాగలదు.

—...

బ్రిటిష్ విద్యుచ్ఛక్తి కేంద్రం నిర్మాణంలో భారతీయుని తోడ్పాటు

న్యూఢిల్లీ, డిసెంబరు 14

ఢిల్లీ ఎలెక్ట్రికల్ ఇంజనీరు శ్రీ వి.కె. నాంగియా ఆసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ అధ్వర్యాన రగ్బీలో శిక్షణ పొందుతున్నారు. లాంక్ షైరులోని బరన్లీలో ఆసోసియేటెడ్ ఎలెక్ట్రికల్ ఇండస్ట్రీస్ నిర్మించుతున్న విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కేంద్రం పనిలో శ్రీ నాంగియా పాల్గొంటున్నారు. విద్యుచ్ఛక్తి ఉత్పాదక యంత్రాలను తయారుచేయడం పనిచేయించడం వంటి పనులన్నీ క్షుణ్ణంగా తెలుసుకొంటున్నారు.

—...

మెదక్ జిల్లాలో పొదుపు ఉద్యమం

మెదక్, డిసెంబర్ 14

మెదక్ జిల్లాకు నిర్ణయింపబడిన పొదుపు పత్రాల అమ్మకపు టార్గెట్ రు. 1.0 లక్షల క్రింద రు. 620650 మేరకు చిన్న మొత్తాల పొదుపు పత్రాలు అమ్మబడినవి. పైగ్ బాండ్లు రు. 14090 మేరకు అమ్మబడినవి.

ఈ నెల 22 నుండి జనవరి 5వ తేదీ వరకు మెదక్ జిల్లాలో పొదుపు ఉద్యమాన్ని విస్తృతం చేయుటకు ఉత్సర్గులు జారీచేయబడినవి.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం

కరీంనగర్ పరిషత్ శాఖ ఎన్నికలు

కరీంనగర్, డిసెంబర్ 14

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కరీంనగర్ పరిషత్ కౌన్సిల్ సమావేశం ఈమధ్యనే జరిగి 1961-62 కొరకు క్రింది కార్యకర్తలను ఎన్నుకొన్నది.

అధ్యక్షుడు శ్రీ ఇ. వి. రత్నయ్య, ఉపాధ్యక్షులు శ్రీ వేంకటశాస్త్రి, మరియు శ్రీ పి ఎస్. కృష్ణమూర్తి, కార్యదర్శి శ్రీడి. మల్లేశం, సహాయ కార్యదర్శులు శ్రీభద్రయ్య మరియు శ్రీసీతారాములు, కోశాధికారి శ్రీ పద్మశివరావు.

కరీంనగర్ పరిషత్ శాఖకు చెందిన వివిధ సమితిశాఖలకార్యకర్తలశిక్షణా శిబిరము రెండుదినములు పైకార్యక్రమముతోపాటు జరిగింది. శ్రీవి.పి. రాఘవాచారి యం.యల్.సి. ఈశిబిరమును విజయవంతముగా నిర్వహించి భారతదేశము మరియు విదేశములయందు ఉపాధ్యాయోద్యమము ఉపాధ్యాయ సంఘవిద్యావిషయాలు మరియు సంస్థ కార్యకలాపములను నడుపు పద్ధతులు మొదలగు అంశములపై వారి ఉపన్యసించిరి. రానున్న సంవత్సరమునందు వివిధ సమితిశాఖలు ఆచరించవలసిన కార్యక్రమమును ఈ శిబిరము చర్చించి ఆమోదించినది. ఈకార్యక్రమమునందు ముఖ్యముగా ప్రాథమిక విద్యాస్థాయిలో ప్రతివిషయమునందు ఒక్కొక్క గ్రేడుకొరకు బోధనోపకరణములు సిద్ధముచేయుట మరియు సమితి స్థాయిలో బోధనా పద్ధతులపై చర్చాగోష్ఠి జరుపుట ముఖ్యముగా చేర్చబడినవి. రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులైన శ్రీ రాంచందర్ సింగ్ ఈ శిబిరమునందు పాల్గొని తమ అమూల్య అభిప్రాయములను వెలిబుచ్చిరి. శ్రీ ఎస్.అప్పారావు, జిల్లావిద్యాశాఖాధికారిస్నాతక సందేశము నిచ్చిరి.

స్థానిక ఉపాధ్యాయులు మరియు యస్.జి.టి.లతో కూడుకొనిన సర్వ సభ్య సమావేశము పైకార్యక్రమంతో పాటు జరుపబడింది. ఈసమావేశంలో శ్రీరాఘవాచారి యం. యల్. సి. శ్రీసురేంద్రనాథ్ హైదరాబాదు యస్.జి.టి.ల కేంద్ర సంఘాధ్యక్షులు శ్రీకన్నప్పన్ కేంద్ర కార్యదర్శి ఉపన్యసించిరి. ఈమధ్య జరిగిన స్టాఫ్ కౌన్సిల్ సమావేశమునందు క్రొత్త వేతన స్కేళ్ళకు సంబంధించినప్రభుత్వ ఆర్డర్లను చర్చించుటకు నియామకించిన ప్రభుత్వ ప్రతినిధులపైఖరిని ఈసమావేశము నిరసించుచు వెంటనే ఈవిషయములు చర్చించుటకై తిరిగి స్టాఫ్ కౌన్సిల్ సమావేశము జరుపవలయునని ప్రభుత్వమును కోరినది, లేకున్న స్టాఫ్ కౌన్సిల్ వలన ఆశించిన ప్రయోజనములు నెరవేరవని తీర్మానించబడింది.

—...

ఆటలద్వారా చదువు నేర్పే పద్ధతి

లండన్, డిసెంబర్ 14

లండన్‌లోని ఒక పాఠశాలలో ఆటలద్వారా పిల్లలకు చదువునేర్పే పద్ధతిని కుమారి ఎస్. కళ్యాణ లక్ష్మి పరిశీలించుతున్నారు. ఇప్పుడు బ్రిటిష్ కౌన్సిల్ ఏర్పాటుచేసిన సౌకర్యంతో మచ్చాస్‌లోని విద్యామందిర్ మెట్రిక్యులేషన్ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయిని కళ్యాణలక్ష్మిలండన్‌లోని ఆడపిల్లల పాఠశాలలోపుస్తకాల చదువుకంటే పిల్లలు తమ అభిమాన విషయాలలో కృషిచేయడం ఎక్కువ పద్రంగం, చిత్రలేఖనంవంటి వాటి ద్వారానే పిల్లలు చదువునేర్చుకోడంలో ఉపాధ్యాయులు సహాయపడుతారు. అది చాలా కుతూహలం కలిగించే పద్ధతి అని కళ్యాణలక్ష్మి ప్రకటించారు. ఆపద్ధతి పూర్తిగా మద్రాస్ పాఠశాలలలో అమలుజరపడం సాధ్యం కాక పోవచ్చు. కాని అమలు జరపదగు మంచి అంశములు చాలాకలవని కూడా ఆమె చెప్పారు.

—...

వియన్నాలోని భారత కార్యదర్శి మృతి

వియన్నా, డిసెం 14

వియన్నాలోని భారత రాయబార కార్యాలయ ఫస్టుసెక్రెటరీ అజయ కుమార్ మిశ్రా నిన్న వియన్నా వైద్యాలయంలో మరణించారు. మరణించిన సమయానికి ఆయన వయస్సు 36 సంవత్సరాలు మత్తుమందు మాత్రలను పొరపాటున అధికంగా సేవించినందున ఆయన మరణించారని తెలిసింది.

—

ఆదిలాబాదు జిల్లాలో కమ్యూనిస్టుల ఎన్నికలప్రచారం

ఆదిలాబాద్, డిసెం 14

ఆంధ్రప్రదేశ్ శాసనసభలోని కమ్యూనిస్టుపక్ష నాయకుడు శ్రీ పుచ్చపల్లి సుందరయ్య ఇతరకమ్యూనిస్టు నాయకులతో ఈ జిల్లాలో ఎన్నికల ప్రచారాన్ని చేయుటకు వచ్చారు. ఇచ్చోడవద్ద శ్రీ సుందరయ్యకు ఘనస్వాగతం ఇవ్వబడింది.

నిర్మల్ డిపోలో బస్సులహీనస్థితి

మంచిర్యాల-చెన్నూరు రోడ్డు పరిస్థితి

(ఓ వి)

భీమారం, డిసెంబర్ 14

నిర్మల్ బస్సుడిపోనుండి వచ్చు బస్సులు ఒక్కరోజుగూడా సరియైన వేళలకు రావడంలేదు. ప్రతిరోజు ఒకటో రెండు బస్సులు చెడిపోయి వుండడమే దీనికి కారణం. నెం. 1817 ఎ.పి జెడ్. గల బస్సు శిరోజులనుండి మంచిర్యాల సబ్‌డిపోలో రిపేరు అగుచున్నది కాని ఇంతవరకు బాగుకానులేదు. మొత్తం బస్సులు ఇలాంటివే వున్నవి 1-12-61 రోజునుండి కరీంనగరునుండి చెన్నూరికి ఒక బస్సు నడుచుచున్నది. ఈబస్సు సాయంత్రము 3-25గం॥ మంచిర్యాల నుండి చెన్నూరు వెడలును. అంతకు 10 నిమిషములు ముందు నిర్మల్ డిపో బస్సు ఒకటి ఆవేళమయములో 3-15 గంటలకు చెన్నూరుకై బయలుదేరుచున్నది. ఈరెండు బస్సులు ఒకేసారి మంచిర్యాలనుండి వెల్లుతవి. మరల చెన్నూరునుండి అదేప్రకారముగా 10 నిమిషముల వ్యత్యాసముతో వచ్చుచున్నవి. కనుక ఒక్క బస్సు కు మాత్రమే ప్రయాణికులుండి రెండవ బస్సు ఖాళీగా నడుచుచున్నది. దీన్ని గూర్చి స్థానిక ఆఫీసర్లు ఏలాంటి శ్రద్ధ వహించడములేదు. కావున 3-15 గంటలకు మంచిర్యాలనుండి వెడలు నిర్మల్ డిపో బస్సును పగలు 12 గంటలకు చెన్నూరికి పోవునట్లు చేసిన బాగుండును. ఎందుకనగా ఉదయము గం॥ 10-30 తర్వాత మంచిర్యాల నుండి చెన్నూరుపోయే వరకు సాయంత్రము గం॥ 3-15 ని. వరకు ఏలాంటి బస్సులులేవు.

సాయంత్రము 6 గం॥ మంచిర్యాల నుండి చెన్నూరుకు రెండవ నైట్ అవుట్ బస్సుపోయి రెండవ దినము ఉదయము 9 గంటలకు చెన్నూరు నుండి బయలుదేరి బల్లార్షానుండివచ్చు లోకల్ ట్రెన్‌కు కనెక్షన్ ఇచ్చేది. ఇప్పుడు ఆబస్సును రద్దుచేసినారు. కావున ఆబస్సును యథాప్రకారంగా నడిపిన ప్రయాణికులకు సౌకర్యము లభించును. మంచిర్యాలనుండి చెన్నూరికి పోయే రోడ్డు చాలా చెడిపోయి వున్నది. కాని దానిపై మాత్రము పి. డబ్ల్యు.డి.వారు ఏలాంటి శ్రద్ధచూపడములేదు ఆరోడ్డుపై మితిమీరినబండ్లు లారీలు మధ్య ప్రదేశ్‌నుండి గూడా వచ్చుచున్నవి. కావున అట్టి రోడ్డును కారు రోడ్డుచేసిన బాగుండును.

మంచిర్యాలలో శాశ్వతాధికారిగా బస్సుల సబ్‌డిపో ఏర్పాటుచేసినారు. అడిపోను మళ్ళీ తీసివేయునట్లు తెల్యుచున్నది. ఎందుకనగా ఇచటనుండి 3 రూట్లకు బస్సులు నడుచును. నిర్మల్ డిపో చెన్నూరికి కనీసము 100మైళ్లకు పైననున్నది. కనుక త్రోవలో ఏదేని బస్సు చెడిపోయినచో రెండు దినముల వరకు అచ్చటనే వుండవలసివస్తున్నది. మంచిర్యాల ప్రతిరూటుకు గూడా సెంటర్‌లో వుండగలదు. ఇందువలన మంచిర్యాలలో సబ్ డిపో ఎప్పటికీ అవసరము. నిర్మల్ డిపో పరిస్థితి అధ్వాన్నముగాఉన్నది. ఇంతకుముందు ఇచ్చుటమన్న క్రొత్త బస్సులన్నిటిని ఆంధ్రకు పంపించి పాతబస్సులు పంపించారు. ఇచ్చట కొన్ని సంవత్సరముల నుండి వి.ఆర్.టి.సికి ఆదాయము వచ్చుచున్నది. కాని క్రొత్తగా నడుపబోయే ఆంధ్రరూట్లకు క్రొత్తబస్సులు పంపడము దీనిని నిర్లక్ష్యము చేయడము జరుగుచున్నది.

.....

మాండ్లా సమీపాన రైల్వేప్రమాదం

ఒకరి మృతి,30 మందికి గాయాలు

జబల్‌పూర్, డిసెంబర్ 14

మాండ్లా-నయన్పూర్ మీటర్ గేజ్ సెక్షన్‌పై మాండ్లాకు 5మైళ్ళదూరాన గత రాత్రి ఇంజను, 4మూడవతరగతి బోగీలు పట్టాలు తప్పగా ఒకరు చనిపోయారని, మరో 30 మంది గాయపడ్డారని, అందుకుగురి పరిస్థితి ప్రమాదకరంగా వుందని మాండ్లా కలెక్టర్ నుండి సమాచార మందింది.

రైలు మాండ్లా నుండి నయన్‌పూర్‌కు బయలుదేరిన తర్వాత జరిగిన యీ సంఘటనలో డ్రైవర్, ఫైర్‌మ్యాన్ చాకచక్యంతో తప్పించుకున్నారు దుస్సంఘటనకు కారణమేమో తెలియలేదు. ఒక బోగీ మాత్రం చాలా నష్టపడిందట.

—

నిరాయుధీకరణ చర్చల కమిటీ

అమెరికా, రష్యాల అంగీకారం

న్యూయార్క్, డిసెంబర్ 14

నిరాయుధీకరణ చర్చలను పునఃప్రారంభించుటకు 18దేశాలతో కూడిన కమిటీ నేర్పాటుచేయుటకుఅమెరికా, రష్యా దేశాలు గత రాత్రి అంగీకారానికి వచ్చి ఆమోదమునకై సమితి సర్వసభ్యసమావేశాన్ని అభ్యర్థించినవి.

లఖ్నోకు మలయా రాజు ఆగమనం

లఖ్నో, డిసెంబర్ 14

మలయారాజు ప్రత్యేకవిమానంలో ఢిల్లీ నుండి నేడు ఉదయం యిచటికి వచ్చారు. గవర్నర్ శ్రీ బి. రామకృష్ణారావు, హోంమంత్రి శ్రీచరణ్ సింగ్ విమానాశ్రయంలో ఆయనకు స్వాగతం చెప్పారు. ప్రస్తుతము వీరు భారతదేశాన్ని మూడువారాలపాటు పర్యటించుటకు వచ్చారు. "ఢిల్లీనుండి యిచటికి బయలుదేరు సపుడు ఉపరాష్ట్రపతి డా॥ రాధాకృష్ణన్, ప్రధాని శ్రీ నెహ్రూ శ్రీమతి ఇందిరాగాంధీ మదితరులు వీడ్కోలుయిచ్చారు. విమానము బయలుదేరునపుడు గౌరవసూచకంగా 21 మార్లు గన్నులు పేల్చి వందనం సమర్పించబడింది" అని ఇచటికి సమాచారమందింది.

—

కామన్వెల్తు దేశాలతో సంప్రతింపులు

లార్డుహోమ్ హామీ

లండన్, డిసెం 14

కామన్వెల్తు దేశాలతో సంప్రతింపులు జరపడానికివర్ధిన ఉద్యోగులను పూర్తిగా వినియోగించుకుంటామని ప్రభువుల సభలో బ్రిటిష్ విదేశాంగ మంత్రి లార్డుహోమ్ డిసెంబరు 5వ తేదీన హామీ ఇచ్చారు. ఐరోపా విపణిలో బ్రిటన్ చేరడానికి సంబంధించిన సంప్రతింపుల విషయములో కామన్ వెల్తులోని ఇతర దేశాలకు సంబంధించే అంశములపై ఆయా దేశములతో సంప్రతింపులు జరుపుతామన్నారు.

—...

సహకార వ్యవసాయం అమలుద్వారా అధికాహారోత్పత్తి

మంత్రి శ్రీ చంద్రమౌళి వివరణ

విజయవాడ, డిసెం 14

సహకార వ్యవసాయం అమలుజరుపుట ద్వారా దేశములో ఆహారకొరతను నిర్మూలించి పేద ప్రజానీకానికి తోడ్పడటమే ప్రభుత్వ ఆశయమని, ఇందులో ఎలాంటి రాజకీయ ప్రయోజనాలూ లేవని ఈ మధ్య శ్రీ రామమోహన గ్రంథాలయం హాలులో జరిగిన పశ్చిమ గోదావరి, కృష్ణాజిల్లాలలోని పీడ్లు లేబర్ కోఆపరేటివ్ సొసైటీల ప్రతినిధుల సమావేశములో పాల్గొనిస్తూ సహకార మంత్రి శ్రీ కల్లూరి చంద్రమౌళి ఉద్ఘాటించారు.

సహకార వ్యవసాయ పథకాలను రాష్ట్రంలో అమలుజరుపుతున్న జాయింట్ రిజిస్ట్రార్ శ్రీ కె. నరసింహులు అధ్యక్షత వహించారు.

శ్రీ బొమ్మదేవర పద్మనాభరావు స్వాగతం చెప్పారు.

శ్రీయుతులు వెల్లంకి విశ్వేశ్వరరావు, సెదర్ల వెంకట సుబ్బయ్య ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ దుగ్గిరాల నారాయణరావు కృతజ్ఞతాభినందనలు తెలిపారు.

—

మల్కాజిగిరిలో ఆస్పత్రి ఏర్పాటు

ముగ్గురు ఉదారులచే రు. 80 వేల విరాళం

హైదరాబాద్, డిసెం 14

మలకాజిగిరిలోకమ్యూనిటీఆస్పత్రి కయి శ్రీయతులు దండు ఆగయ్య దండు పెంటయ్య బచ్చువీరన్న 7 వేల చదరపుగజాల స్థలం పెద్దభవనందానికి అనుబంధంగా ఉద్యోగులు నివసించడానికి క్వార్టర్లుగల దానిని విరాళంగా యిచ్చారు. ఈ మొత్తం ఆస్తి విలువ రు- 80 వేలవరకు ఉంటుంది. ప్రజల విరాళాలతో పర్ణశాలగా ఈ ఆస్పత్రిని రు- 8 వేలు ప్రభుత్వం మంజూరు చేసింది.

భారతదేశానికి గోవా పుట్టుకురుపు

పోర్చుగీసువలసలనుండి వైదొలగక తప్పదని శ్రీ ఝూ స్పష్టీకరణ

న్యూయార్క్, డిసెం 14

పోర్చుగీసులు భారత ప్రభుత్వాన్ని రేకెత్తించుటకు అనుసరిస్తున్న విధానాలను నిరసిస్తూ గోవా భారతదేశం పుట్టుకురుపులాగుందని, వ్రణమును తొలగించుట తప్పదని సమితి భారత శాశ్వత ప్రతినిధి శ్రీ సి. ఎస్. ఝూ నిన్న ఇచట విలేఖరుల సమావేశములో అన్నారు.

గోవా సమస్య వలన విధానము సమస్య కనుక పోర్చుగీసులతో వారి వలసలను గురిస్తూ భారత ప్రభుత్వము సంధి కుదుర్చుకోలేదని ఆయన స్పష్టపరచారు. గోవాపై ఇంతలో దాడి జరుపుటకు కార్యక్రమమేమీలేదు. కాని పోర్చుగీసులు తమ చేష్టలనుడుగకున్న దాడి జరుపాల్సిరావే వస్తుందని శ్రీ ఝూ వెల్లడించారు.

పోర్చుగీసుకు సైతికముగా, రాజకీయముగా నాటో రాజ్యాలు దొడ్డి దారిన సైనిక సహాయమొనర్చుటను శ్రీ ఝూ విమర్శించారు.

భద్రతా మండలి అధ్యక్షునకు భారత ప్రభుత్వము మొన్న, నిన్న సమర్పించిన రెండు లేఖల సారాంశం గూడా వెల్లడించబడింది. మొదటి లేఖలో పోర్చుగీసులు దురాక్రమణకు అయత్నమగుచున్నారని తెలుపబడింది. రెండవ లేఖ పోర్చుగీసులు భారత ప్రభుత్వాన్ని రేకెత్తించుటకు జరిపిన చర్యలను పేర్కొంటూ పోర్చుగీసు ప్రభుత్వం చేసిన ఆరోపణలు ఖండించబడినవి.

విదేశాలు భారత భూభాగాన్ని ఆక్రమించుకొనుటను భారత ప్రభుత్వము సహించదు. భారతదేశము వలస విధానానికి వ్యతిరేకముగా పోరాడుచున్నది. భారత ప్రభుత్వం శాంతప్రభుత్వము. శాంతి దాని విధానం. పోర్చుగీసులు దానిని గమనించకపోరు అని శ్రీ ఝూ విలేఖరులకు చెప్పారు.

అవసరమైతే సైనిక చర్య తీసుకుంటామని నెహ్రూ చేసిన ప్రకటనను గూడా ఆయన ప్రస్తావించారు పోర్చుగీసులు తమ చర్యలకు స్వస్తి చెప్పకున్న బహుశా సైనిక చర్య అవసరము అవుతుందేమోనని ఆయన అన్నారు.

పోర్చుగీసు ప్రభుత్వము స్వయముగా సైనిక చర్యకయినా తలపెట్టియుంటుంది. లేదా భారతదేశాన్నందుకు రేకెత్తిస్తూ ఉండవచ్చునని ఆయన ఆరోపించారు. పోర్చుగీసు ప్రయత్నాలన్నీ వచ్చే మాసము చర్చకు రానున్న అంగోలా సమస్య నుండి ప్రపంచ దృష్టిని మళ్ళించుటకేనని శ్రీ ఝూ అన్నారు.

పశ్చిమ దేశాలు గోవా విషయములో పోర్చుగీసులకుమద్దతునిస్తున్నందున భారత ప్రజల అభిమానాన్ని కోల్పోయినవని ఆయన అన్నారు.

గోవా సమస్య వల్ల నాటో రాజ్యాలతోగాని, చైనా సమస్యవల్ల రష్యాతోగాని భారతదేశ స్నేహ సంబంధాలు చెడవని ఆయన వెలిబుచ్చారు.

.....

చిత్తూరులో హిందీ విద్యాలయం

హైదరాబాద్, డిసెం 14

దక్షిణభారత హిందీ ప్రచార సభ (మద్రాస్) ఆధ్వర్యంలో 1962ఏప్రిల్ నుండి చిత్తూర్‌లో హిందీ ప్రచార విద్యాలయం ఏర్పరచబడుతుంది. దీనిలో విశారద లేక ప్రవీణ పరీక్ష ప్యాసయినవారే చేర్చుకొనబడుతారు.

భారత పురాతత్వ సర్వే శతాబ్ద్యుత్సవాలు

ప్రధాని శ్రీ నెహ్రూ ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 14

ఈ యంత్ర యుగంలో పురాతత్వ శాస్త్రం మనం గతాన్ని తెలుసుకొని కొంత అధిక విధేయతతో ప్రవర్తించుటకు సహకరిస్తుందని ప్రధాని శ్రీ నెహ్రూ నేడు అన్నారు.

ఇచట విజ్ఞాన భవనంలో భారత పురాతత్వ సర్వే శతాబ్ధిత్సవాలకు, ఆసియా పురాతత్వంపై అంతర్జాతీయ సమ్మేళనానికి ప్రారంభోత్సవం జరుపుతూ శ్రీ నెహ్రూ యంత్రయుగం గొప్పవిజయాలనుసాధించింది. అయితే యీ విజయాలు మానవాభివృద్ధికి ఉండాల్సిన ప్రాముఖ్యమను కలిగియున్నవా? అను సందేహం కలుగుతుంది" అన్నారు.

ఇంగ్లాండు, ఫ్రాన్సు, పశ్చిమజర్మనీ రష్యా, అమెరికా, ఆసియా దేశాల నుండి సమ్మేళనంలో దాదాపు 250 మంది ప్రతినిధులు పాల్గొంటున్నారు.

అంతకుముందు శ్రీహుమాయూన్ కబీర్ స్వాగతం చెబుతూ భారతపురాతత్వ సర్వే డిసెంబర్ 1,1861 లో ప్రారంభమయిందని, ప్రపంచంలోని పురాతన సర్వే బహుశా యిదియే కావచ్చునని, స్వాతంత్ర్యానంతరం పురాతత్వశాఖ జరిపిన సర్వేవల్ల ఎన్నో మాతనాంశాలు బయటపడి చరిత్రకు దోహదంచేసిననవిఅన్నారు.

—

అగ్నేయాసియా భద్రత

లండన్, డిసెంబర్ 14

"అగ్నేయాసియా భద్రతకు ప్రమాదం పొడసూపినప్పుడు సింగపూర్‌ను మాత్రమేకాదు, మలయాలోని స్థావరములన్నింటినీ బ్రిటిష్ ప్రభుత్వం వినియోగించు కోవచ్చు" అన్నారు. మలయా సమాఖ్య ప్రధాన మంత్రి శ్రీతుంకూ అబ్దుల్ రహమాన్.

కమ్యూనిజమ్ పట్ల మలయా వైఖరిని గురించి అడుగగా "నేను తటస్థ వాదినిశాను. చావో బతుకో శామన్వెల్తులోనే తేల్

డిపోజిట్లు
3 దినముల నుండి
10 సంవత్సరముల వరకు
సంవత్సరము ఒక్కంటికి
3% నుండి 5% వరకు
వడ్డీ చొప్పున
స్వీకరించబడును.

సేవింగ్స్ బ్యాంక్ ఖాతాలు ఇప్పుడు
సంవత్సరము ఒక్కంటికి
3% చొప్పున చక్రవడ్డీ
సంపాదించును

ది బ్యాంక్ ఆఫ్ ఇండియా లిమిటెడ్



టి.డి.కన్సారా, జనరల్ మేనేజర్.

B/C/74 TL

సెంట్రల్ రైల్వే

టెండర్ నోటీసు

డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్‌వారు 1-1-1962 నుండి 31-3-1963 వరకు వార్షిక సెక్షనల్ కంట్రాక్టులకొరకు 29-12-1961 మధ్యాహ్నం 13-00 గం॥వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి.

I (ఎ) రు. 50,000/- ఖరీదువరకు మెయింటెనెన్స్, రిపేర్ పనులు, కొత్తపనులకు (అన్ని అంశములు మాస్టర్ షెడ్యూల్)

(బి) సప్లయి, కొయ్యపనుల యేర్పాట్ల మినహాయించి రు. 50,000 ఖరీదువరకు మెయింటెనెన్స్, రిపేర్ పనులు, క్రొత్తపనులకు.

II ఒకేవ్యాయమునకు ప్రతి అంశమునకు రు. 5,000/- కంటె యెక్కువకాని వస్తువుల సప్లయి.

టెండరుదార్లు పైన పేర్కొనబడిన I (ఎ), 1 (బి) మరియు II అంశములకు ప్రత్యేకముగా (విడి భాగములు) రేట్లు పేర్కొనవలెను. మరియు ఏ అంశమునకుగాని లేక అన్నిటికిగాను రేట్లు అంగీకరించుటకు రైల్వే వారికి హక్కుగలదని గమనించవలెను.

క్రమ సంఖ్య	నార్తరన్ డివిజన్	వస్తువుల అంచనా విలువ	డిపాజిట్ శాతం	వస్తువుల అంచనా విలువ	డిపాజిట్ శాతం
	నార్తరన్ డివిజన్	రు.	రు.	రు.	రు.
1.	మన్మాడ్‌నుండి పర్భని, మన్మాడ్, పర్భని మినహాయించి.	1,50,000/-	3,800/-	30,000/-	800/-
2.	పర్లీ-వైద్యనాథ్ నుండి పర్భని-మడ్‌ఖేడ్, పర్లీ వైద్యనాథ్ మినహాయించి మరియు పర్భని మడ్‌ఖేడ్ కలుపుకొని.	1,50,000/-	3,800/-	30,000/-	800/-
3.	మడ్‌ఖేడ్‌నుండి సికింద్రాబాద్, మడ్‌ఖేడ్ సికింద్రాబాద్ మినహాయించి మరియు జానకంపేట, బోధన్ లైన్లు కలిపి.	1,25,000/-	3,200/-	25,000/-	700/-
4	మడ్‌ఖేడ్‌నుండి ఆదిలాబాద్, మడ్‌ఖేడ్ మినహాయించి మరియు ఆదిలాబాద్ కలుపుకొని.	1,00,000/-	2,500/-	30,000/-	800/-

టెండరు ఫారములను డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) కార్యాలయమునుండి ప్రతిదానికి రు. 2/- చెల్లించి 28-12-1961 మధ్యాహ్నము 12-0 గం॥ లోపు పొందవచ్చును. ఈ పైకం వాపసు యివ్వబడదు మిగతా వివరములను డివిజనల్ సూపరింటెండెంట్ (ఇంజనీరింగ్) సెంట్రల్ రైల్వే, సికింద్రాబాద్ నుండి పొందవచ్చును.

మిస్ బియట్రిస్‌వుడ్
రూపొందించిన పింగాణీ వస్తుప్రదర్శనము
1961 డిశంబర్ 12 తేదీ నుండి 18 తేదీ వరకు
హైదరాబాద్ లోని తిలక్ రోడ్ లోగల సరోజినీదేవిహాల్ నందు
ఏర్పాటు చేయబడినది
మీరు ఆహ్వానింపబడుచున్నారు
ప్రతిరోజు ఉదయం 9-30 నుండి 12-0
సాయంత్రం 4-30 నుండి 8-0 గం॥
తెరచి యుంచబడును.
అఖిలభారత హస్తకళల బోర్డు
DA 61/556

ఆకాశవాణి

హైదరాబాదు-ఎ

శనివారం డిసెంబర్ 16

405.4 మీ (740 కిలోసై)

ఉ॥ 6-30 సుప్రభాత్, 6-35 భక్తి రంజని, 6-55 కార్యక్రమ వివరణ. 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 విజయవాడవలె, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 బృందగానము, 8-45 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 వనితావాణి. 1-30 లలిత్ సంగీత్: ఎ. వి. సావిత్రి, 1-50 తె-వా, 2-00 హైదరాబాద్ విలలె, 2-10 ఉ-వా, 2-20 హైద్రాబాద్ విలలె, 2-30 క్రికెట్ వ్యాఖ్యానం. 3-25 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3 45 బాలానందం చిన్నపిల్లల కార్యక్రమము, 4-15 క్రికెట్ వ్యాఖ్యానము, 5-10 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడశ్రోతలకు. 7-00 తె-వా, 7-15 అధ్యాత్మ రామాయణ్ శాస్త్రి ప్రసంగ్: భరద్వాజ్ వాల్మీకి స్తవన్ ఉదాహరణాత్మక ప్రసంగం (హిందీ) వి. రామమూర్తి "రేణు". 7-30 పుస్తక సమీక్ష, 7-45 ప్రసంగం, (ఉర్దూ), 7-55 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ), 8-00 ఆంగ్ల ప్రసంగము, 8-15 ఎస్. రామకృష్ణ అయ్యర్, 8-30 రేడియో మ్యూస్ రిల్, 8-40 విరామ సంగీతం, 8-45 ప్రస్తుతవిశేషాలు. 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము ఓలేటి వెంకటేశ్వర్లు (ఢిల్లీనుండి రిలే), 11-00 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

హైదరాబాద్-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ॥ 6-30 హైద్రాబాద్ ఎ వలె, 7-45 ప్రసార సమాప్తి.

8-00 హైదరాబాద్ ఎ వలె, 8-45 ప్రసార సమాప్తి.

42.02 మీ (7140 కిలోసై)

మ॥ 10-30 హైద్రాబాద్ ఎ వలె, 2-00 ఎస్. రామకృష్ణ అయ్యర్, 2-30 హైద్రాబాద్ ఎ వలె. 3-25 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

3-45 హైదరాబాదు ఎవలె, 5-10 ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా॥ 6-00 హైదరాబాద్ ఎ వలె, 6-15 గ్రామస్థులకార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 ప్రాదేశిక్ సుగమ్ సంగీత్, 8-00 హైదరాబాదు ఎ వలె, 9-15 నాటిక, 9-30 హైదరాబాద్ ఎ వలె, 11-00 వాతావరణ సూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ

357. 1 మీ (840 కిలోసై)

ఉ॥ 6-30 శుభోదయం, 6-35 భక్తి రంజని: శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం. 6-55 ప్రసారతరంగిణి, 7-00 తె-వా, 7-15 సంగీత శిక్షణ, 7-30 మండా బలరామశర్మ: వేణువు, 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ॥ 10-30 క్రికెట్ వ్యాఖ్యానం, 12-30 కార్మికుల కార్యక్రమము, 1-00 "వనితావాణి" స్త్రీలకు, 1-30 గానసుధ, 1-50 తె-వా, 2-00 బొమ్మరిల్లు పిల్లల కార్యక్రమము, 3-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

ప్రత్యేక ప్రసారము

3-35 క్రికెట్ వ్యాఖ్యానం, 5-10 ప్రసార సమాప్తి.

సా॥ 6-00 స్థానికప్రకటనలు. 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమం, 7-30 పుస్తక సమీక్ష, వి అంకయ్య 7-40 ఫిల్మ్ సంగీతం, 8-00 మండా బలరామ శర్మ: వేణువు, 8-30 (ఢిల్లీ నుండి రిలే). 8-40 విరామ సంగీతం. 8-45 ప్రసంగము, 9-00 అం-వా, 9-15 పొరపాటు అడ్రసు నాటిక, రచన: వి. శివరామరావు. 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము. ఓలేటి వెంకటేశ్వర్లు (ఢిల్లీ నుండి రిలే), 11-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

కొత్తజీతాల స్కేళ్ల ప్రకటనల పట్లనిరసన

స్టేట్ టీచర్స్ యూనియన్ చే

హైదరాబాదు, డిసెం 14

డిసెంబరు 8 వ తేదీన హైద్రాబాదులో జరిగిన రాష్ట్ర ప్రభుత్వోపాధ్యాయ సంఘ కార్యనిర్వాహకవర్గ అత్యవసర సమావేశములో రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ ఉపాధ్యాయులపే స్కేళ్ళను 1958లో గాని 1961 లో గాని రివైజు చేయక పక్షపాతవైఖరి వహించినదనియు దీని వలన తెలంగాణ ఉపాధ్యాయులలో తీవ్రఅసంతృప్తి ప్రబలియున్నదని ఒక తీర్మానం ద్వారా ప్రకటింపబడినది. అన్నిజిల్లాలనుండి ప్రతినిధులు పాల్గొనిన యీ సమావేశానికి ఉపాధ్యాయ సంఘ అధ్యక్షులు శ్రీ రామచంద్రసింగ్ అధ్యక్షత వహించారు. తెలంగాణ పే స్కేళ్ళను క్రొత్త స్కేళ్ళలో యిమిడ్చి తెలంగాణ ఉపాధ్యాయుల ఆర్థికయిబ్బందులను తొలగించవలెనని అర్థించబడింది.

స్టాఫ్ కౌన్సిలులో పే స్కేళ్ళ సవరింపును చర్చించకపోవడంచేత స్టాఫ్ కౌన్సిలు నిర్మాణము నిష్ప్రయోజనమైనదనియు, స్టాఫ్ కౌన్సిలులోని ఉపాధ్యాయులప్రతినిధుల వైఖరినిబట్టి పరుస్తూ, సర్వీసు కాలాన్ని బట్టి పే స్కేళ్ళలాభములు కూర్చకపోవడం సిఫారసులలో పెద్దలోపమని ప్రధాన తీర్మానంలో పేర్కొన్నారు. వివిధ యూనియనుల డిమాండ్లను చర్చించుటకు స్టాఫ్ కౌన్సిలు ప్రత్యేక సమావేశాన్ని వైర్మను ఏర్పాటుచేయాలని ఒకతీర్మానంలో కోరబడింది. ప్రస్తుత పేఫార్ములాను మార్చవలసిన అవసరమెంతైనాఉన్నదని అట్టి పరిస్థితులలో తెలంగాణ పే స్కేళ్ళనుకొనసాగించడం అవసరం కాదనికూడా సమావేశం అభిప్రాయపడింది.

క్రొత్త స్కేళ్ళకు ఆమోదం కూడదని ఆదేశిస్తూ సభ్యులకు వైఖరిక చేసింది. కార్యాచరణ త్వరలో నిర్ణయింపబడగలదనిప్రకటించారు. కార్యనిర్వాహకవర్గపు తీర్మానములనమలు జరుపుటకు ఒక హైపవ్వర్ కమిటీని కార్యనిర్వాహకవర్గమునియమించింది

ఇతరతీర్మానాలు

ఉపాధ్యాయుల వృత్తికి అవసరమైనయోగ్యతల సభివృద్ధిచేసి కొనుటకు అనేక సంవత్సరాలనుండి కల్గింపబడిన సౌకర్యమునసరించి పబ్లిక్ పరీక్షలశాలము డ్యూటీగా పరిగణింపవలెననికోరింది. సంవత్సరము మధ్యలో విద్యాశాఖ జారీచేసిన సర్క్యులర్ ప్రకారము ఒకసంవత్సరము సెకండరీగ్రేడు ట్రైయినింగు విద్యార్థులకు ఇంగ్లీషుబోధనా పద్ధతులు నిర్బంధ పరీక్షావిషయాలుగా ప్రవేశ పెట్టబడుట మిక్కిలి అసమంజసము కాన విద్యాశాఖ సత్వరందీనిని రద్దు చేయాలని సూచించింది. సర్వీసులో నున్న టీచర్లకు ట్రైయినింగు సెలవునకోరకు పి. యస్. సి నిబంధనలు అనువర్తింపచేయుట సముచితము కాదన్న అభిప్రాయాన్ని విద్యాశాఖ డైరెక్టరుతో అదనపుసిబ్బందిని యేర్పాటు చేసి పే ఫిక్సేషన్ స్టేట్ మెంట్లను మంజూరు చేయవలెనని అభ్యర్థించింది. పేబిల్లు సెంటర్ల హెడ్‌మాస్టర్లకు అలవెన్సు మంజూరుచేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది. జనరల్ సెక్రటరీ శ్రీ రామయ్య నివేదికను సమర్పించారు. సెక్రటరీ శ్రీ సంజీవరావు అభినందనములు తెలిపారు. (ప. వి.)

కృష్ణదేవరాయ భాషానిలయ వజ్రోత్సవం

హైద్రాబాద్, డిసెం 14

1962 జనవరిలో శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయ వజ్రోత్సవాలు జరుగుతాయి. ఈఉత్సవాలకై స్థానిక గ్రంథాలయాల కార్యకర్తలు డెలిగేట్లుగా చేరడానికి రు. 2 జిల్లాల వారికై రు. 5 రుసుము తీసికొనబడుతుంది. జనవరి 5 వ తేదీ వరకు డెలిగేట్లుగా చేరవచ్చును.

రాకపోకలు

ఆంధ్రప్రదేశ్ శాసనసభాధ్యక్షులు డాక్టరు ఎ. కాశేశ్వరరావు డిసెంబరు 17వ తేదీన ఉదయము 6-30గంటలకు బయలుదేరి ఖమ్మం వెళ్ళుతారు. అక్కడ జిల్లావిద్యార్థుల సమావేశాలకు ప్రారంభోత్సవముచేసి 18వ తేదీన ఉదయము 11 గంటలకు హైద్రాబాదుకు తిరిగి వస్తారు.

కేంద్ర విద్యామంత్రి డాక్టరు కె. యల్. శ్రీమాలి డిసెంబర్ 28వ తేదీన ఉదయము 10-30 గంటలకు మద్రాసునుండి కారులో బయలుదేరి తిరుపతికి వస్తారు. 30వ తేదీన ఉదయము 7-30 గంటలకు కారులో బయలుదేరి మద్రాసుకు తిరిగి వెళ్ళుతారు.

దండకారణ్య ప్రాజెక్టు

వెళ్ళడానికి హెచ్చుమంది నిర్వాసుల విముఖత్వం

న్యూఢిల్లీ, డిసెం 14

దండకారణ్య ప్రాజెక్టువిషయంలో చెప్పుకోదగిన అభివృద్ధి సాధించి పశ్చిమ బెంగాల్ శిబిరాలలోఉన్న అనేక మంది నిర్వాసులకు పునరావాసకల్పనకై ఏర్పాట్లు చేసినప్పటికి తరలివెళ్ళడానికి చాలా తక్కువ కుటుంబాలు మాత్రమే సుముఖంగా వున్నందుకు భారత ప్రభుత్వం తమ విచారం తెలియ జేస్తున్నదని, ఒక పత్రికా ప్రకటనలో కేంద్ర ప్రభుత్వ పునరావాస కల్పన మంత్రిత్వ శాఖ వెల్లడిచేసింది. ఆ పత్రికా ప్రకటనలో ఇంకా ఇలావుంది.

గత 11 నెలలో అనగా 1961 జనవరి 1వ తేదీ నుంచి 1900 కుటుంబాలు మాత్రమే దండకారణ్యానికి తరలి వెళ్ళాయి. ఈ సంవత్సరారంభములో పశ్చిమ బెంగాలు శిబిరాలలో సుమారు 17,000 రైతుకుటుంబాలు ఉన్నాయి. వీరందరికీ జట్లు జట్లుగా ఇచ్చిక వద్దతినిదండకారణ్యానికి వెళ్ళడానికి వీలుకల్పిస్తూ నోటీసులు ఇచ్చారు. చిట్టచివరి జట్టుకు నోటీసు గడువు 1961 సెప్టెంబరు 15వ తేదీతోనే అంతమయింది. కాని పశ్చిమ బెంగాలు ప్రభుత్వం కోరికపై భారత ప్రభుత్వం మరో 90 రోజులు గడువు పొడిగించింది. ఈ గడువుకూడా 1961 డిసెంబరు 15వ తేదీన అంతమవుతుంది. ఇంతచేసినప్పటికీ చాలా తక్కువ మంది మాత్రమే దండకారణ్యానికి వెళ్ళారు. వీరి సంఖ్య చాలానిరుత్సాహకరంగా ఉంది.

ప్రొగాటూల్స్ ఉద్యోగుల తొలగింపు

విస్తరణ పథకము నమలు పరచుటలో జాప్యమువల్లేనని ప్రకటన

హైద్రాబాద్, డిసెం 14

ప్రొగాటూల్స్ కార్పొరేషన్ విస్తరణ పథకం 1962 మధ్యభాగం నుండి అమలు పరచు నుద్దేశంతోనియమించిన కాజువల్, ప్రొబేషనరీ సిబ్బందిని పథకమునమలు పరచుటలో జాప్యం జరుగుచున్నందున ఉద్యోగాల నుండి తొలగించాల్సి వచ్చిందని పాలకవర్గం నేడొక ప్రకటన చేసింది.

కార్పొరేషన్ భారీయెత్తున ఉద్యోగులను తొలగించుచున్నదను వార్తలను పాలకవర్గం ఖండించింది. ప్రస్తుతం తొలగింపబడినవారిని అవసరమైతే తిరిగి ఉద్యోగంలోకి తీసుకొనుటజరుగుతుందనికూడ ఆ ప్రకటనలో తెలుపబడింది. ఉద్యోగుల తొలగింపు దురుద్దేశంతోకూడినదికాదని స్పష్టంచేయబడింది.

కాంగోపట్ల బ్రిటన్, ఫ్రాన్సుల ప్రవర్తన

ఆఫ్రేషియా దేశాల ప్రతినిధుల విమర్శ

న్యూయార్క్, డిసెంబర్ 14

సమితి కాంగోలో తీసుకొనుచున్న చర్యలపట్ల బ్రిటన్, ఫ్రాన్సు దేశాల ప్రవర్తనను ఆఫ్రేషియా దేశాలసభ్యులు నిన్న విమర్శిస్తూ భద్రతా మండలి, సమితి ఉద్దేశాలు నెరవేరేవరకుకాంగోలో సమితి చర్యలను కొనసాగించాలని అభ్యర్థించినవి,

46 ఆఫ్రేషియా దేశాల ప్రతినిధులు సంయుక్తంగా విడుదలచేసిన ప్రకటనలో బ్రిటన్, ఫ్రాన్సు దేశాల పేర్లు తెలుపకున్నా సమితి సభ్యదేశాలు కొన్ని సమితి చర్యలతో యేకీభవించటంలేదనుట వాటి నుద్దేశించియేనని భావించబడుచున్నది. కాంగో చర్యలలో అమెరికా కొంతవరకు సహాయపడుచున్నదని కొన్ని భద్రతామండలి సభ్యదేశాలు సహకరించుటలేదని ప్రకటనలో పేర్కొనైనది. ఆ కొన్ని దేశాలు అంటే బ్రిటన్, ఫ్రాన్సులే.

ఘోరమైన రైల్వే ప్రమాదాలు

గత సంవత్సరంకన్నా ఈ సంవత్సరం అధికమని మంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, డిసెం 14

గతంలోకన్నా యీ సంవత్సరం తీవ్రమైన రైల్వే దుస్సంఘటనలుఅధికమని రైల్వే ఉపమంత్రి శ్రీ పానవాఖ్ ఖాన్ నేడు రాజ్యసభలో చెప్పారు

గత సంవత్సరం 13 ఘోర ప్రమాదాలు జరుగగా యీ సంవత్సరం 15 జరిగినవి ఈ సంవత్సరం జరిగిన 15 ఘోర ప్రమాదాల్లో 131 మంది మరణించారని, 428 గురు గాయపడ్డారని అంతకు ముందు మంత్రి ఒక సభ్యునకు సమాధానమిచ్చారు.

భారత దేశానికి బ్రెజ్‌నెవ్ ప్రయాణం

మాస్కో, డిసెం 14

సోవియట్ ప్రెసిడెంట్ లియోనిడ్ బ్రెజ్‌నెవ్ భారతదేశ పర్యటనకై యిచటినుండి బయలుదేరారని టాస్ వార్తా సంస్థ ప్రకటించింది.

సుప్రీం సోవియట్ ప్రెసిడియం డిప్యూటీ ప్రెసిడెంట్ తురాబాయ్ కులాటోవ్, విదేశీయాంగ ఉపమంత్రి యాకోవ్ మాలిక్ ఆయన వెంట నున్నారు.

రాష్ట్రంలో ఎన్నికలు

ఫిబ్రవరి 19 నుండి 25 వరకు నిర్వహణ

హైద్రాబాద్, డిసెం 14

1962 ఫిబ్రవరి 19 నుండి ఆంధ్రప్రదేశ్‌లో పోలింగ్ జరుగుతుంది. రాష్ట్ర శాసనసభకు 300 మంది లోకసభకు 48 మంది ఈ రాష్ట్రం నుండి ఎన్నుకోబడుతారు.

పోలింగ్ ఫిబ్రవరి 19, 21, 23 మరియు 25 తేదీలలో నాల్గు దఫాలుగా జరుగుతుంది.

ఓట్ల లెక్కింపు మొదలయి ఫిబ్రవరి 25 నుండి ఫలితాల ప్రకటన ప్రారంభమవుతుంది. హైద్రాబాద్ నగర ఫలితాలు ఫిబ్రవరి 28న వెల్లడి చేయబడుతవి. 1962 మార్చి 7లోగా దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో క్రొత్త శాసనసభలు అస్తిత్వం లోకి వస్తాయి.

వెండిబంగారుధరలు

సముద్రాల రాఘవయ్య గారి చంద్రయ్య సిద్దంబర్ బజారు ఫోన్ నెం. 4890.

హైద్రాబాదు, డిసెం 14

బంగారం	120-75
అశోక్ చిప్	121-00
నవరత్న	96-00
వెండి (1కిలో గాంధర)	229-00
చిల్లర (10 గ్రాంలధర)	2-12

ఆంధ్రప్రదేశ్ టెండర్ నోటీస్

"ఎ" లోగడ టెండర్ నోటీసులో బూర్గంపాడునుండి ఏటూరు-నాగారం రోడ్డు (మేన్ లైను) కొంత భాగము మరియు భద్రాచలం బ్రిడ్జి కుడి అప్రోచ్ రోడ్డునుండి మేన్ లైన్‌కు కలుపు నిర్మాణం కొరకు కోరబడిన టెండర్ ఈ క్రింది "ఎ"లో చూపిన ప్రకారం మార్చుచేయబడినది.

టెండర్ తీసుకోబడు తుది తేదీ మరియు టెండర్ ఫారము అమ్మబడు తేదీలు తదితర నిబంధనలు పూర్వము ప్రచురించిన ప్రకారమే యుండును.

"బి" ఈ క్రింద నుదహరించిన పనులకొరకు ప్రచురింపబడిన టెండర్ నోటీసు ఈ మూలమున రద్దుపరుచబడినది.

వ. నెం	పనిపేరు	టెండర్ ఫీజు	టెండర్ డిపాజిట్	పనిపూర్తి చేయవలసిన కాలము
	"ఎ"			
1.	బూర్గంపాడు నుండిఏటూరు నాగారంరోడ్డునిర్మాణము (కొంత భాగము)	1,87,400/-	లం॥ సం॥ 4,685/-	రూ. న.పై 12 18-26 మాసములు
	"బి"			
		టెండర్లు తీసుకోబడు ఆఖరు తేదీ.		
1.	హన్మకొండ-నాగారం రోడ్డు మైలు 42/1లో దయ్యాల మడుగు వాగుపై హైలెవెల్ బ్రిడ్జి నిర్మాణము చేయుట.	15-12-61		
2.	వలిగొండ-తొర్రూరు రోడ్డుపై చెయిన్ 455.77లో బ్రిడ్జి నిర్మాణముచేయుట.	15-12-61		
3.	మూల వాగుపైన, చేములవాడకు పోవు రోడ్డు పై బ్రిడ్జి నిర్మించుట.	27-12-61		
4	నిర్మల్-మంచేరియాలరోడ్డు మైలు 76 నుండి మైలు 102 వరకు బ్లాక్ టాపింగు చేయుట.	27-12-61		
5.	నిర్మల్ నుంచి మంచేరియాల రోడ్డున మైలు 55 నుండి మైలు 75 వరకు బ్లాక్ టాపింగ్ చేయుట.	27-12-61		

(సి. కృష్ణారెడ్డి)
సూపరింటెండింగ్ ఇంజనీయర్,
పి. డబ్ల్యు. డి. వరంగల్ సర్కిల్, హన్మకొండ.

9 వ మహత్తర వారము
అద్భుత సాహసకృత్యములు గల కథావస్తువు
శేఖర్ ఫిల్మ్స్:
చిన్నన్న శపథం
(తెలుగు)
దర్శకత్వం: టి. ప్రకాశరావు.
(ఇల్లరికం ఖ్యాతి)
తదుపరి మార్పు:
రాజరాజేశ్వరి
వరంగల్
కమల్
హైద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00 మరియు 9-30.
—అన్నపూర్ణా పిక్చర్స్ విడుదల.

8 వ సంయుక్త వారం
ఇంపైన వినోదము నిచ్చు ఉత్తమ చిత్రము
హైదరాబాద్ మూవీస్ వారి
పెళ్లికానిపిల్లలు
దర్శకత్వం: సి.యస్ రావు

తా: జగ్గయ్య, గుమ్మడి, కాంతారావు, రమణారెడ్డి, చలం, పద్మనాభం, హరినాథ్, రామకృష్ణ, జమున, సూర్యకాంతం, సూర్యకళ, రాజశ్రీ, పద్మిని ప్రియదర్శిని, పార్వతి, కృష్ణవేణి.
సంగీతం: వేణు.
సాగర్ హైద్రాబాద్. చిత్రా సికింద్రాబాద్.
ఆటలు: 2-30, 6-00, 9-30.
మరియు శ్రీనివాస్ వరంగల్ రాధాకృష్ణ మహబూబ్‌నగర్
—రామకృష్ణా పిక్చర్సు విడుదల.

5 వ సంయుక్త వారము
ఉన్నవూరు, కన్నవారు,
ఏ నాటికైనా అడవాళ్ళకు దూరం కావలసిందేగా!
వాణిగా నూతన నటి శారద అత్యద్భుతంగా నటించిందని జన వాక్కు
రఘురామ్ ఫిల్మ్సు వారి

తండ్రులు కొడుకులు
(తెలుగు)

తా॥ కృష్ణకుమారి, కాంతారావు, పద్మనాభన్, గుమ్మడి, చలం, ప్రభాకరరెడ్డి (హైద్రాబాద్), నూతన నటి "శారద"
దీపక్ మహల్- హైద్రాబాద్. లక్ష్మి- వరంగల్.
ఆటలు: 8-00, 6-15 మరియు 9-30.
—వాణీ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూటర్స్ విడుదల

నేడే చూడండి!
సికింద్రాబాద్.. అలంకార్ లో
హైదరాబాద్.. అశోక్ లో
రాజశ్రీ వారి
శేభాష్ రాజా
తారాగణం.. నాగేశ్వరరావు.. కాంతారావు.. రేలంగి.. రాజసులోచన. దేవిక.. గిరిజ
దర్శకుడు... రామకృష్ణ
సంగీతం... ఘంటసాల

నేడే గొప్ప ప్రారంభం

ఆకర్షణీయమైన వినోదమునిచ్చు ఉత్తమ సాంఘిక చిత్రం.

ఆర్. కె. ఫిలిమ్సు సిల్వర్ జుబ్లీ హిట్

జిన్‌దేశ్ మెగంగాబహతి హై

సంగీతం: శంకర్ జైకిషన్.

తా: రాజ్‌కపూర్, పద్మిని, ప్రాణ్, లలితాపవార్,

అజంతా - సికింద్రాబాదు.

ఆటలు: 3-00, 6-15 మరియు 9-30 గం॥

—దిల్‌షాద్ ప్రైవేట్ లి., విడుదల.

నేడు, రేపు, ఎల్లుండి

ఉదయం 11-0 గం॥

ప్రత్యేక ఆటలు:

ఇంపైన సంగీతమయ చిత్రం

రాజనందిని

(తెలుగు)

తా: అంజలీదేవి, ఎన్. టి. రామారావు, రేలంగి, జి. వరలక్ష్మి, రాగిణి.

ప్రభాత్ - హైదరాబాద్

22-12-61 శుక్రవారము నుండి గొప్ప విడుదల

అందాలు చిలికించే జంటచే ఆత్యద్భుతనన్నివేశములకూర్చిన చిత్రము.

భారతీయుల అభిమాన దర్శకునిచే నమర్పించబడు ఉత్తమ కథావస్తువు.

సుబోధ్ ముఖర్జీ ప్రొడక్షన్స్

జంగ్లీ (ఈస్టుమ్యాన్‌కలర్)

తా॥ అందాలరాణి సైరాబాను, షమ్మీకపూర్, శశికళ, అనూప్‌కుమార్, అజా, లలితాపవార్, హెలెన్.

నిర్మాత, దర్శకుడు: సుబోధ్ ముఖర్జీ

సంగీతం: శంకర్ జైకిషన్

దిల్‌షాద్ హైద్రాబాద్ కమల్ హైద్రాబాద్ అజంతా సికింద్రాబాద్

—ప్రకాశ్ పిక్చర్స్ విడుదల.

నేటి రాత్రి 9-00 గంటలకు

గోషామహల్ స్టేడియం, హైద్రాబాద్‌నందు గొప్ప ప్రారంభం

ప్రతిరోజు 2 ప్రదర్శనములు: 6-15 మరియు 9-15 గంటలకు

శని, ఆది వారములు సా॥ 3-15 గంటలకు మ్యాటినీ.

మిమ్ముల సంభ్రమాశ్చర్యములలో ముంచెత్తు మహత్తర ఆకర్షణీయ ప్రదర్శనం.

మహోజ్వల ఆకర్షణీయ ప్రదర్శనమని కొందరు.
మనమందరము తప్పక చూడవలసినదని అందరూ చెప్పుచున్నారు.

జెమినీ సర్కస్

(ప్రాచ్యఖండములో ప్రఖ్యాత ప్రదర్శనం)

భారత ప్రధాని శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ అంతటివారే అభినందించియున్నారు.



ప్రపంచములోని అన్ని ప్రాంతములనుండి తెప్పించి మంచి శిక్షణ నిప్పించబడిన వందలాది వన్యమృగములతో చూచుటకు భయోత్పాతముగొల్పు బ్రహ్మాండమైన ప్రదర్శనం

ప్రతి కార్యక్రమమూ కొనియాడదగినది.

రేట్లు:- బాక్స్ రు. 4-25, డెస్ సర్కిల్ రు. 3-25, మొదటి తరగతి రు. 2-25, రెండవ తరగతి రు. 1-25, గ్యాలరీ రు. 0-65 న. పైసలు.

సర్కస్ ఆవరణలో రు. 4-25; రు. 3-25; రు. 2-25 తరగతులకు ప్రతిరోజు ఉ॥ 9-00 నుండి 12-00 గం॥ ల మధ్యన అడ్వాన్సు బుకింగ్.

ఆహ్లాదకరమైన వినోదమునకు 'జెమినీ' ని జ్ఞాపకముంచుకోండి.

ఫోన్: 5077.

Editerinted pus Published by N. Narotham Reddy M. A. for the Golkonda Pudlication Ltd. Golkonda Printing Press Hyderabad A. P.

జీవిత సంగ్రహం:

సోవియట్ అధ్యక్షుడు లియొనిడ్ ఇలిచ్ బ్రెజ్నేవ్

ప్రముఖ సోవియట్ రాజ్యాంగ వేత్త, పార్టీ నాయకుడూ, సోవియట్ దేశ సుప్రీం సోవియట్ అధ్యక్షుడూ అయిన లియొనిడ్ ఇలిచ్ బ్రెజ్నేవ్ 1906 డిసెంబరు 19నకమెన్‌స్కోయీ అనే ఉక్రేనియన్ నగరంలో (ఇప్పుడు దినిపెరుద్జిన్‌స్కోయ్ జెర్జిన్‌స్క్)ఒకఉక్కు కార్మికుని కుటుంబంలో జన్మించారు.

ఆయన 15వ ఏట పనిలో చేరారు. పనిచేస్తూ నేచదువుకున్నారు. 1927లో ఆయన కుర్స్క్‌లోని ఒక వ్యవసాయ పాఠశాలలో పట్టా పుచ్చుకున్నారు.

ఆ తర్వాత బ్రెజ్నేవ్ కొన్ని సంవత్సరాలపాటు యూరల్స్‌లో మొదట భూమి సర్వేయర్‌గానూ, ప్రాంతీయ భూమి పరిపాలనోద్యోగిగానూ, ఆ తర్వాత యూరల్, ప్రాంతీయ భూ పరిపాలనాశాఖ ఉపాధిపతిగానూ పని చేశారు.

బ్రెజ్నేవ్ మళ్ళీ చదువుకొనసాగించారు. 1935 లో ఒక లోహ విజ్ఞాన విద్యాలయంలో శిక్షణపూర్తిచేసుకుని కొన్నేళ్ళపాటు డ్నీప్రోద్ జెర్జిన్‌స్కీలోని ఇనుము ఉక్కు కర్మాగారంలో ఇంజినీరుగా పనిచేశారు.

అక్కడే ఆయన తన పార్టీ కృషి, సాంఘిక కృషి ప్రారంభించారు. 1937 మే నెలలో డ్నీప్రోద్ జెర్జిన్‌స్క్ గ్రామిక ప్రజా ప్రతినిధుల సోవియట్ కార్యవర్గానికి ఉపాధ్యక్షులుగా ఎన్నుకొనబడ్డారు.

1938 మే నెలలో బ్రెజ్నేవ్ పార్టీ పనిలో తన కాలమంతా వినియోగించడం ప్రారంభించారు. త్వరలోనే ఆయన డ్నీప్రోద్ జెర్జిన్‌స్క్ ప్రాంతీయ కమ్యూనిస్టు పార్టీ శాఖకు కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు.

ద్వితీయ ప్రపంచయుద్ధకాలములో (1941-45) రణరంగంలో సైన్యంతో పాటుండి రాజకీయ కృషిసాగించారు.

యుద్ధానంతరం బ్రెజ్నేవ్ మళ్ళీ పార్టీకృషి సాగించారు. 1946 లో, ఉక్రెయిన్ కమ్యూనిస్టుపార్టీ జపరోజీ ప్రాంతీయశాఖకు ప్రథమ కార్యదర్శిగా ఎన్నుకోబడ్డారు. 1947 నవంబరులో నీప్రాపెట్రోవ్‌స్క్ ప్రాంతీయ పార్టీ కమిటీ ప్రథమకార్యదర్శిగానూ, 1950జూలైలో మోల్డావియాకమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ ప్రథమకార్యదర్శిగానూ ఎన్నుకోబడ్డారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 19వ మహాసభ తర్వాతలియొనిడ్ బ్రెజ్నేవ్ సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడుగానూ, కేంద్రకమిటీ ప్లీనరీ సమావేశంలో, సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్రకమిటీ కార్యదర్శిగానూ, అధ్యక్షవర్గ ప్రత్యామ్నాయ సభ్యుడుగానూ ఎన్నుకోబడ్డారు.

1954 ఫిబ్రవరి నుండి 1956 మార్చి వరకూ ఎల్. ఐ. బ్రెజ్నేవ్ కజక్‌స్తాన్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శిగా పనిచేశారు.

సోవియట్ కమ్యూనిస్టుపార్టీ 20వ, 22వ మహాసభలలో ఆయన మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. 1957 జూన్‌నుండి బ్రెజ్నేవ్ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కమిటీ అధ్యక్షవర్గంలో సభ్యుడుగా వున్నారు.

1950 లో డ్నీప్రాపెట్రోవ్‌స్క్ ప్రాంతములోని లెనిన్ నియోజక వర్గముమండి ఎల్. ఐ. బ్రెజ్నేవ్ దేశములోని అత్యున్నత శాసనాధికార సంస్థ అయిన సోవియటు దేశ సుప్రీం సోవియటుకు సభ్యుడుగా ఎన్నుకోబడ్డారు. తరువాత 1954 లోనూ, 1958లోనూ జరిగిన ఎన్నికలలో కూడా ఆయన యీ శాసన సభకు ఎన్నుకోబడ్డారు.

1960 మే నెలలో సోవియట్ దేశ సుప్రీం సోవియట్ 5వ సమావేశములో ఎల్. ఐ. బ్రెజ్నేవ్ సోవియట్ దేశ సుప్రీం సోవియట్ అధ్యక్ష వర్గ సభాపతిగా (సోవియటు దేశ అధ్యక్షుడు) ఎన్నుకోబడ్డారు.

సోవియటుదేశ అధ్యక్షుడు ఎల్. ఐ. బ్రెజ్నేవ్, ఇతర దేశాలతో సోవియటు దేశపు స్నేహ సంబంధాలను పటుతరము చేయడమువట్ల చాలా శ్రద్ధవహిస్తున్నారు. ఈ సంవత్సరము ఆయన ఘనా, గినీ, మొరాక్కో, సుడాన్, ఫిన్లాండ్ దేశాలకు సుహృద్భావ యాత్రలుచేశారు.

1961లో శ్రీ బ్రెజ్నేవ్‌కు సోవియటు సామ్యవాద వీర ఉన్నత బిరుదము బహూకరించబడింది. ఆయనకు అనేక సోవియటు, విదేశీ బిరుదులూ, పతకాలూ కూడా లభించాయి.

భారత రాష్ట్రపతి డాక్టరు రాజేంద్రప్రసాద్ ఆహ్వానాన్ని పురస్కరించుకుని ఎల్. ఐ. బ్రెజ్నేవ్ భారతదేశానికి వస్తున్నారు.

—...

భోవనగిరి సంజీవనగర్ కాలనీ

భోవనగిరి, డిసెంబర్ 14

సంజీవనగర్ కాలనీ నుండి కల్లుదుకాణాన్ని, ఇతర అక్రమకట్టడాలను తొలగించ జేయవలసినదిగా భోవనగిరి హరిజనులు తహసిల్దార్‌కు ఒక విజ్ఞాపన పత్రాన్ని సమర్పించుకున్నారు.

నౌకాదళ దినోత్సవ సందేశాలు

న్యూఢిల్లీ, డిసెం 14

రేపు జరుగనున్న భారత నౌకాదళ దినోత్సవాల సందర్భంలో శుభాకాంక్షలు తెలుపుతూ ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి, రక్షణమంత్రి, నౌకాదళ ప్రధాని సందేశాలు పంపారు

ఉపరాష్ట్రపతి సందేశం: "నౌకాదళ దినోత్సవ సందర్భంలో భారత నౌకాదళానికీ, ఉన్నత అధికార్లకూ, యితర సిబ్బందికీ శుభాకాంక్షలు తెలుపుతున్నాను. భారతీయుల సముద్రయానపు అలవాట్లు, నౌకాయాన కలాపాలు చరిత్ర పారంభం నుంచీ ప్రసిద్ధిచెందినవి, మన నౌకాదళం మాత్రం లేబ్రాయపుది. ఈ పన్నెండేండ్ల స్వల్ప వ్యవధిలోనే మన నౌకాదళం ఉన్నత శిక్షణ పొంది సత్వరాభివృద్ధి చెందడం నిజంగా ఆశ్చర్యకరం. మన తూర్పు, పశ్చిమ తీరాల రక్షణ భారత నౌకాదళానికి అప్పగించాము. ఈ గురుతర బాధ్యతను మన నౌకాదళం సమర్థవంతంగా నిర్వహించగలదన్న పరిపూర్ణ విశ్వాసము మనకున్నది. భారత నౌకాదళం సాధించిన విజయాలను ప్రశంసిస్తూ, ఈ దళం అభ్యుదయ పథాన పురోగమించగలదన్న విశ్వాసం భారత ప్రజలందరికీ గలదని హామీ ఇస్తున్నాను, మన నౌకాదళం ముమ్ముందు యింతకంటే అధికముగా జాతికి సేవ చేయ గలదని ఆశిస్తూ మరొకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నాను."

ప్రధానమంత్రి సందేశం: "భారత నౌకాదళ దినోత్సవ సందర్భంలో నౌకాదళంలోని మన యువజనులకు నా శుభాకాంక్షలు పంపుతున్నాను. మన రక్షణదళాలు మన దేశీయాంగ, విదేశ విధానాలకు అనుగుణముగా వ్యవహరిస్తున్నాయి. యితరదేశాలతో శాంతి, సామరస్యాలతో వ్యవహరించడమే మనవిధానం. అదే సమయంలో మనం అమలుజరిపే విధానాలకు దేశ రక్షణ, సరిహద్దుల రక్షణ, స్వాతంత్ర్య రక్షణ అతిముఖ్యం. ఇతరుల ప్రయోజనాలకు హానికలిగించడం మన ఉద్దేశంకాదు అయితే ఇతర దేశాల దురాక్రమణచర్య లనుమనంసహించేదిలేదు.

ఆ కారణాన మన రక్షణ దళాలు శక్తిసామర్థ్యాలలోనేమి, వ్యవహారాలలోనేమి ఉన్నత ప్రమాణాలను పాటిస్తూ భారతదేశంయొక్క నైతిక విలువలను శాంతి శాంతి కృషిని పరిరక్షించాలి. నౌకాదళంలోని మన సిబ్బంది యీ ఉన్నత ప్రమాణాలను కాపాడుతున్నారు. ఇకముందుకూడా మన నౌకాదళ ఉద్యోగులు ఇట్టి ప్రమాణాలను పాటిస్తూ దేశానికి సేవచేస్తూ యితరులకు మార్గదర్శకత్వం వహించగలరని ఆశిస్తున్నాను."

రక్షణ మంత్రి సందేశం: "భారత నౌకాదళ దినోత్సవ సందర్భంలో నౌకాదళ ఉద్యోగులకూ దానికాలాకు సాంకేతిక కార్మిక సిబ్బందికీ హృదయ పూర్వక శుభాకాంక్షలను తెలుపుతున్నాను. ఈ దళం శక్తిసామర్థ్యాలు ఇనుమడించినందుకు వారికివారి అభినందనలు తెలుపుతున్నాను. విమాన వాహక నౌక "విక్రాంత్" కొత్తదే కనుక నౌకాదళం అభివృద్ధికిచిహ్నం.

సుదీర్ఘమైన మనతీరాన్ని రక్షించడములోనూ, నౌకల రక్షణ లోనూ మన నౌకాదళ సిబ్బంది బహుముఖ ప్రజ్ఞతో కృషిచేస్తున్నారు. మీకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు.

నౌకాదళ ప్రధాని సందేశం; భారత నౌకాదళ వార్షిక దినోత్సవం యీవాడు దేశవ్యాప్తంగా జరుగుతున్నది. లోగడవలెనే మన నౌకాదళ ప్రాభవాన్ని ప్రజలకు చూపడానికి శక్తికొలదీ కృషిచేస్తాము. ఈ సంవత్సరానికి నౌకాదళందృష్ట్యా ఒక ప్రత్యేకత వున్నది. నౌకాదళ విస్తరణలో ప్రస్తుతదళ పూర్తి అయింది. కొత్త నౌకలను రేర్పడంవల్ల సాంకేతిక సంబంధమయిన అనేక కొత్త సమస్యలు ఉత్పన్నం కావచ్చు. మనమందరము నడుములు బిగించి, కొత్త సవాళ్లను ఎదుర్కొని, ముందడుగు వేయగలమని విశ్వసిస్తున్నాను. భారత నౌకాదళంలోని అందరికీ మరొకసారి శుభాకాంక్షలు తెలుపుతున్నాను."

గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

దేవరకొండ, డిసెంబర్ 14

గుడిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన శంకుస్థాపన మరియు ప్రారంభోత్సవము తేది 17-12-61 ఆదివారము సాయంత్రము 4-30 గంటలకు గౌ॥ శ్రీ అల్లాయార్ ఖాన్ జిల్లా కలెక్టరు నల్లగొండగారిచే జరుగును' ప్రాథమిక ఆరోగ్య కేంద్రమును గౌ॥ శ్రీ జి ఎస్. రెడ్డిగారు జిల్లా పరిషత్ చైర్మన్ ప్రారంభిస్తారు.

సుల్తాన్ బజార్, ఆబిడ్ రోడ్

లేక సికింద్రాబాద్ స్టేషన్ రోడ్‌లో మళ్లీ కావలెను. మంచి కిరాయి చెల్లించబడును. సంప్రదించండి:

డ్రెస్ ప్యాలెస్,
చిక్కడపల్లి, హైద్రాబాద్.
[A. A.]

కీర్తిశేషులైన నవాబ్ సాలార్ జంగ్ బహదూర్‌చే సేకరింపబడిన వస్తువుల

4 రోజుల గొప్ప వేలం

17-12-61 నుండి 20-12-61వరకు దివాన్ దేవిడి, సిటీప్యాలెస్ నందు జరుపబడును.

నేడు, రేపు తనిఖీ

జె. మూసా అండ్ సన్స్

ఆక్షనీర్స్. ఫోన్: 5111

ఇండియన్ నావి

1962-63 కు కంట్రాక్టులు

కమాండర్, ఈస్టుకోస్టు, విశాఖపట్నం వారు 1-4-1962 నుండి 31-3-1963వరకు దిగువ కంట్రాక్టులకు 2-2-1962 వరకు అందునట్లు సీల్డు టెండర్లు కోరుచున్నారు టెండరు ఫారములు, ఇతర సంబంధించిన సమాచారమును టెండరు దార్లు దేనిలో అభిలాష కలిగి యున్నట్టి కంట్రాక్టును ప్రత్యేకముగా పేర్కొనుచు దరఖాస్తు పంపిన పైవారినుండి పొందవచ్చును. బేస్ విక్టుయలింగ్ యార్డ్, విశాఖపట్నం:మాంసము, చేప, గుడ్లు, కోళ్ళ సప్లయి. రు: 8,18,980/- కూరలు, పండ్లు, ఆలుగడ్డ, ఉల్లిగడ్డ సప్లయి. రు: 1,70,040/- బొగ్గు, క్విక్ లైమ్ స్లాక్డ్ లైమ్ మరియు వంట చెరకు సప్లయి. రు:67,480/-బస్ సప్లయి. రు: 11,070/- సంచారపు ద్రవ్యముల సప్లయి. రు: 24,840/- ఐ. ఎన్. ఎస్. సిక్కార్పు విశాఖపట్నం, పాదరక్షలుజాగుచేయుట. రు: 18,860/- ఉద్యోగుల యూనిఫారములు కుట్టుట. రు:88,170/- సివిలియన్ సైనికుల యూనిఫారములు కుట్టుట. రు: 1,190/- సిక్ బేలినెవ్ ఉతుకుట. రు: 1,480/- ప్రభుత్వ వస్త్రముల ఉతుకుట. రు: 1,290/-

నావల్ ఆర్మమెంట్ డిపో, విశాఖపట్నం తూనిక క్రానులు, రాళ్ళ రిపేరు/ వోవర్ హాల్/ మెయింటి నెన్సు రు: 1,440/-

పై కంట్రాక్టు విలువలు అంచనాయే.

D A-208 (2) / 61

9 వ సంయుక్త వారం

సదాశివ్ చిత్రాస్:

భాభీకి చుడియాఁ

తారలు: మీనాకుమారి, బాల్‌రాజ్‌సహోని, అజీత్, సీమ, శైలేశ్, ఓంప్రకాష్.

దిల్షాద్ - హైదరాబాద్.

ఆటలు: 3-15, 6-15, 9-30 గం॥

—శ్రీ బాలాజీ పిక్చర్ విడుదల.

ప్రకటన

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్

(స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సబ్సిడరీ)

ప్రత్యేక చట్టము క్రింద ఇండియాలో ఇన్‌కార్పొరేట్ చేయబడినది. సభ్యుల హక్కు పరిమితమై వున్నది.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైద్రాబాద్ మేనేజిమెంటు వారు

తమ బ్రాంచీ కార్యాలయమును మైసూర్ రాష్ట్రములో

బిదర్ జిల్లాలోని భాల్కీ యందు

15-12-61 శుక్రవారం ప్రారంభిస్తున్నారని

తెలుపుటకు సంతసించుచున్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

ఈ దిగువ పేర్కొన్న పనులకై రిజిష్టరైన వ. వ. శాఖ కంట్రాక్టర్ల నుంచి ఫర్మ్‌లనుంచి సీలువేసిన టెండర్లు పిలువబడుచున్నవి.

క్రి సం.	పని పేరు	కంట్రాక్టు స్వభావము	ధారావతు మొత్తము 2 1/2 0/0	టెండరు పత్రముల ఖరీదు	పని పూర్తి చేయవలసిన కాలము
	సాలార్‌జంగ్ నేషనల్ మ్యూజియం భవన నిర్మాణము చార్మినార్ మహా హైద్రాబాదులో సెంట్రల్ బ్లాక్ నెం.2 ప్లింత్ లెవల్ వరకు.				
1.	ముందు సరళభాగము	పీస్‌వర్క్-K2	6,880/-	12.24	8 నెలలు
2.	లోనిఅర్ధవృత్తభాగము	పీస్‌వర్క్-K2	2,850/-	10.20	8 నెలలు
3.	బయటి ఎడమభాగము	పీస్‌వర్క్-K2	3,700/-	10.20	8 నెలలు
4.	బయటి కుడి భాగము	పీస్‌వర్క్-K2	3,500/-	10.20	8 నెలలు

1. టెండర్లను 9-1-62 తేదీ సాయంత్రము 3-30 గంటల వరకు స్వీకరింపబడును. మరియు దిగువ సంతకము చేసిన వారిచే అదేరోజున 4గంటలకు తెరువబడును.

2. టెండరు పత్రములు, షెడ్యూల్లు మొదలగు పత్రములు 1-1-62 తేదీ లగాయతు 8-1-62 తేదీ వరకు రెండు రోజులును కలుపుకొని ఆఫీసు పనిచేయు రోజులలో, ఆఫీసు వేళలలో పైన పేర్కొన్న ఖరీదును చెల్లించి కొనుక్కోవచ్చును. టెండర్ల కొరకు దరఖాస్తులు పెట్టుకొనుటకు 30-12-61 తుది తేదీ.

యం. శేషుమాధవరావు
సూపరింటెండింగ్ ఇంజినీర్,
వ. వ. శాఖ, సిటీసర్కిల్ సోమాజిగూడ, హై (ఆం. ప్ర.)

14వ సంయుక్త వారం!

సిటిజన్స్ ఫిలిమ్స్ వారి:

గంగా జమున

(టెక్నికలర్)

సంగీతం: నౌషాద్. దర్శకత్వం నితిన్‌బోస్.

తా: దిలీప్‌కుమార్, వైజయంతిమాల, నాసిర్ ఖాన్.

ప్యాలెస్- హైద్రాబాద్.

ప్యారడైజ్ -సికింద్రాబాద్.

ఆటలు: 3-00, 6-15, 9-30 గం॥ మరియు

అశోక్ నిజామాబాద్ లక్ష్మి గుల్బర్గా

చంద్రకాంత్— రాయ్‌చూర్.

డిస్ట్రిబ్యూటర్స్: సంగీత్ ఫిలిమ్స్.

పురజనుల కోర్కెపై తిరిగి

నేడు 2-30 నుండి

ప్రారంభం

వీనస్ పిక్చర్స్

పెళ్ళికానుక

(తెలుగు)

తా: వాగేశ్వరరావు, వి. సరోజాదేవి, రేలంగి, గుమ్మడి, జగ్గయ్య, కృష్ణకుమారి, గిరిజ.

దర్శకత్వం: శ్రీధర్

రాజేశ్వర్

సికింద్రాబాద్

ఆటలు: 2-30, 6-00, 9-30.

—నవయుగ విడుదల.

నేడు మధ్యాహ్నం 12-30 నుండి ప్రారంభం

న్యూ ప్రెసియస్ పిక్చర్స్

జిందగీ ఔర్ ఖ్వాబ్

తా: మీనాకుమారి, రాజేందర్‌కుమార్, జయంత్, ఆగ, నాజ, ప్రతిమాదేవి, జీవన్‌కళ.

దర్శకత్వం: ఎస్. బెనర్జి సంగీతం: దత్తారాం కథ: కమల్ అమ్రోహి

లిబర్టీ- బషీర్‌బాగ్ ప్రకాష్- మంగల్‌హాట్

శుక్ర, శని, ఆది 4 ఆటలు: 12-30, 3-30, 6-30, 9-30.

సోమవారము నుండి ప్రతిరోజు 3-30 కు మ్యాటినీ.

మనోహర్- సికింద్రాబాద్

శుక్ర, శని, ఆది 3 ఆటలు: 3-30, 6-30, 9-30.

ఆటల సమయములలో అడ్వాన్సు బుకింగ్.

—శ్రీ బాలాజీ పిక్చర్స్ విడుదల.

శ్రీ సహజస్వభావముల చిత్రించిన ఉత్తమ కథావస్తువు